మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## బిఎస్‌పి బహిరంగ సభకు హాజరు కావాలి



ప్రవీణ్‌కుమార్‌ను ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

**కంగ్టి, జులై 21, ప్రభాతవార్త:** ఆగస్టు 22వ తరాఖున నారాయణఖేడ్ పట్టణంలో నిర్వహించే బిఎస్‌పి బహిరంగ సభకు ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను హాజరుకావాలని పార్టీ తాలుకా ఇంచార్జి బోరుగి భీమన్న ఆహ్వాన పత్రికను అందచేశారు. ఈ సందర్భంగా భీమన్న మాట్లాడుతూ పట్టణంలో భారీ ఎత్తున నిర్వహించే సభకు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరవుతున్నట్లు భీమన్న పేర్కొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన అదనపు కలెక్టర్లు



కలెక్టర్ శరత్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆదనపు కలెక్టర్ మాధురి

**సంగారెడ్డి మున్సిపాలిటి జులై 21, ప్రభాతవార్త:** సంగారెడ్డి నూతన జిల్లా ఆదనపు కలెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించిన బి.చంద్రశేఖర్, ఆర్.డి.మాధురిలు శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి శుభాకాంక్షలు తెలిపి, సాదరంగా అహ్వానించారు.



సమావేశంలో మాట్లాడుతన్న కలెక్టర్ రాజర్షిషా

## సీజనల్ వ్యాధులపై సమీక్షా సమావేశం

**మెదక్ అర్బన్, జులై21 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, చంటి క్రాంతి కిరణ్‌ల ఆధ్యక్షతన జిల్లాలోని నియోజకవర్గాల వారీగా సీజనల్ వ్యాధులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీజనల్ వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, టైఫాయిడ్, వైరల్ ఫీవర్ గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. మెదక్ నియోజకవర్గంలో మూడు డెంగ్యూ పాజిటీవ్ కేసులు, దుబ్బాక నియోజకవర్గంలో రెండు డెంగ్యూ పాజిటీవ్ కేసులు, ఆందోల్ నియోజకవర్గంలో ఒక డెంగ్యూ పాజిటీవ్ కేసు, నర్సాపూర్ నియోజకవర్గంలో ఒక డెంగ్యూ కేసు నమోదు అయ్యాయని, మొత్తం ఏడు కేసులు మెదక్ జిల్లా పరిధికి సంబంధించినవని, దోమలు పుట్టకుంకా, కుట్టకుండా చూడాలని తెలిపారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే నిర్వహించాలన్నారు. ఇంటి చుట్టు ప్రక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిలవకుండా చూసుకోవాలని ఇంట్లో టైర్లు, కూలర్లు, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, వడి పారేసిన వస్తువులు, ప్లాస్టిక్ డబ్బాలు, వాడిన కొబ్బరి బొండంలు, రోలు మొదలైన వాటిలో నీటి నిల్వలు లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చందు నాయక్, జిల్లా స్టాటిస్టికల్ అధికారి డాక్టర్ నవీన్, సహాయ మలేరియా అధికారులు కుమారస్వామి, విజయేందర్, కమ్యూనిటీ హెల్త్ అధికారి రహీంపాషా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రక్షణ కవచాలు లేకుండా కేజీవీల్స్ ట్రాక్టర్లను తారు రోడ్డుపై తిప్పితే చర్యలు

**-జిల్లా రవాణా శాఖ అధికారి జీవీ. శ్రీనివాస్‌గౌడ్**

**మెదక్ అర్బన్, జులై21 ప్రభాతవార్త:** రక్షణ కవచాలు లేకుండా కేజీవీల్స్ ట్రాక్టర్లను తారు రోడ్డుపై త్రిప్పితే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాంటి ట్రాక్టర్లపై కేసు నమోదు చేసి భారీ జరిమానా విధించడం జరుగుతుందని జిల్లా రవాణా శాఖ అధికారి జీవీ. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. రక్షణ కవచాలను బిగించిన తరువాతే కేజీవీల్స్ ట్రాక్టర్లను రోడ్లపై తిప్పాలన్నారు. కేజీవీల్స్‌కు రబ్బర్, ఐరన్ పాడ్లు విధిగా బిగించాలని, అలా బిగించడం వల్ల రోడ్లు ధ్వంసం కాకుండా ఉంటుందన్నారు. కేజీవీల్స్ ట్రాకర్లపై ప్రత్యేక నిఘా చేపడతామని డీటీవో పేర్కొన్నారు.

## శిథిలావస్థకు చేరిన 32 ఇళ్లను తొలిగించుటకు నోటీసులు జారీ

**మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ వైస్ చైర్మన్**



విఘ్నేశ్వర కాలనీ వద్ద గల కుంట నుండి నీటిని కాలువల ద్వార తొలిగిస్తున్న పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ తదితరులు

**నర్సాపూర్, జులై 21, ప్రభాతవార్త:** గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండాబారీ నుండి అతిభారీ వర్షాలు కురుస్తున్నందున నర్సాపూర్ పట్టణంలోని వివిద వార్డుల్లో పర్యటించి పురాతనమైన ,శిథిలావస్థకు చేరుకున్న 32 ఇండ్లను గుర్తించినట్లు నర్సాపూర్ మున్సిఫల్ కమీషనర్ వెంకట్‌గోపాల్ తెలిపారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని వార్డుల్లో పర్యటించారు. ఈసందర్భంగా నర్సాపూర్ మున్సిపల్ కమీషనర్ వెంకట్‌గోపాల్ మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో పురాతన , శిథిలావస్థకు చేరుకున్న భవనాలు, 32 ఇండ్లు గుర్తించగా అవికూలీ పోయే ప్రమాదమున్నందున అట్టి శిథిలమైన భవనాలు ఇండ్లను స్వచ్ఛందంగా తొలిగించుటకు యజమానులకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలోని విఘ్నేశ్వకాలనీ వద్ద గల కుంటలో నుండి తుంగను జెసిబితో తొలిగించి కాలనీలో నారునుకాలువల ద్వార వర్షపు నీటిని తొలిగించామని తెలిపారు.ఈ వర్షాలు నాలుగు రోజులు కురువనున్నందున ప్రజలు అందరు జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మేరకు ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలని, చిన్న పిల్లలు, పెద్దలు ఇండ్లలోనే ఉండి బయటకు వెళ్లకుండాతగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు.ప్రజలు కరెంటు స్థంభాలకు, విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలన్నారు. రోడ్లన్ని జలమయమైనందున నీటి గుంతల వైపు చిన్నపిల్లలను వెళ్ళనీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇట్టి బారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండుటకు మెదక్ జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి తగు సూచనలు,ఆదేశాలు జారీ చేశారని మున్సిపల్ కమీషనర్ వెంకట్‌గోపాల్ తెలిపారు.నర్సాపూర్ మున్సిపాలిటీ ద్వార రెండు అత్యవసర బృందాలు ఏర్పాటు చేయనైనదని తెలిపారు.

### పోగొట్టుకున్న ఫోన్‌ను బాధితునికి అందజేత

**జగదేవాపూర్, జులై 21, ప్రభాతవార్త :** పోగొట్టుకున్న ఫోన్‌ను సీఈఐఆర్ యాప్ ద్వారా గుర్తించి బాధితునికి ఎస్ఐ కృష్ణమూర్తి శుక్రవారం అందజేశారు. మండల పరిధిలోని పీర్లపల్లి గ్రామానికి చెందిన ఏర్ర సాయిలు నెల క్రితం తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకోగా దీంతో బాధితుడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ కృష్ణమూర్తి అధ్వర్యంలో పోలీసు సిబ్బంది రమేష్ సీఈఐఆర్ పోర్టల్ యాప్‌లో సెల్ ఫోన్ వివరాలు నమోదు చేసి బ్లాక్ చేశారు. ఫోన్ దొరికిన వ్యక్తి అందులో ఉన్న సిమ్ కార్డు తీసేసి తన సిమ్ కార్డు వాడుతుండగా సెల్ ఫోన్ వినియోగిస్తున్న అతని ఫోన్ నెంబర్ వివరాలు పోలీసులకు తెలియడంతో వెంటనే పోయిన ఫోన్ వాడుతుండడం గుర్తించి అతని వద్ద నుంచి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. బాధితుడు ఫోన్‌ను అప్పగించారు.

# హుస్నాబాద్‌లో కమలం అభ్యర్థి ఎవరో!?

### ఎవరూ ఊహించని అభ్యర్థిగా ఇంటెలిజెన్స్‌కు సమాచారం

### తెలంగాణలో బిఆర్ఎస్, బిజెపి మిలాఖత్ ఎత్తుగడలు



**హుస్నాబాద్, జులై 21, ప్రభాతవార్త :** హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిగా కమలం పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎవరూ ఊహించని అభ్యర్థికి స్థానం కల్పించి బిఆర్ఎస్ పార్టీకి అంతర్గతంగా అండగా నిలవడానికి మిలాఖత్ అయి తోడ్పాటునందించేందుకు వ్యూహం రచించినట్లు ఇంటెలిజెన్స్ వర్గాల నుండి సమాచారం లీక్ అవుతోంది.సహజంగా పోరులో గెలిచేందుకు పోటీపడాల్సిన తీరుతో కాకుండా ప్రజలకు చూసేందుకు పోటీనే అనుకునేట్లుగా ఉంటూనే అంతర్గతంగా బిఆర్ఎస్‌కు అండగా నిలిచేలా కుయుక్తులు పన్నినట్లు సమాచారం.కమలం పార్టీలో టికెట్ దక్కించుకుని ఎవరు బలిపశువు అవుతారోనని సర్వత్రా ఆసక్తిగా పలువురు వేచి చూస్తున్నట్లు వినికిడి.కమలం పక్షాన పోటీ చేసే అభ్యర్థులు గట్టిగా పోటీ ఇచ్చినట్లు కేవలం కనిపించేలా ఎత్తుగడలు వేస్తూ హుస్నాబాద్ నియోజకవర్గంలో మాత్రం బిజెపి ఓటమి ఖాయం అనేలా వ్యవహారం చనున్నట్లు అవగతమౌతోంది.ఇదిలా ఉండగా హుస్నాబాద్ నియోజకవర్గబరిలో ఇప్పటికే చాలా కాలం నుండి ఓదార్పు యాత్రలు,యువత పక్షాన నిలిచేలా ఆటలపోటీలు తదితరాలు నిర్వహిస్తూ పులువురిని ఆకట్టుకునే కార్యక్రమాలను నిర్వహిస్తూ టికెట్ మాకే దక్కుతుందనే ఆశలో అభ్యర్థులున్నారు. వీరు ఇలా ఉంటే పార్టీ అధిష్టానం వ్యూహం మాత్రం వేరేలా ఉన్నట్లు అందిన సమాచారం మేరకు వినికిడి. హుస్నాబాద్ నియోజకవరగంలో బిజెపి ప్రత్యర్థిగా ఎట్టి పరిస్థితిలోనూ కాంగ్రెస్ పార్టీ ప్రభావం చూపించకుండా ఉంటేలా ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ బిజెపి పావులు కదుపుతున్నట్లు సమాచారం.ఇందుకు కాంగ్రెస్ పార్టీకి ఎట్టి పరిస్థితిల్లోనూ ఓట్లు పడకుండా నిరోధించాలనే ఎత్తుగడతో ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకుగాను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డికి గట్టి పోటీగా నిల్చుని ఓట్లను చీల్చాలని కుయుక్తులు పన్నుతున్నట్లు వినికిడి. ఇందుకోసం ప్రవీణ్‌రెడ్డి ఓట్లకు గండిపెట్టేందుకు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డిని కానీ లేని పక్షంలో కర్ణకంటి మంజులారెడ్డిని రంగలోకి దింపాలని బిజెపి పార్టీ యోచిస్తున్నట్లు సమాచారం.ఈ అభ్యర్థుల ఎంపికతో బిజెపికి అటు కాంగ్రెస్ పార్టీకి చెక్ పెట్టినట్లుగానూ విజయం సాధంచినట్లుగానూ ఉంటుందని కమలం పార్టీ భావిస్తున్నట్లు సమాచారం.దీంతో కాంగ్రెస్ పార్టీకి చాలా నష్టం కలిగే అవకాశాలు ఉంటాయి. ఎందుకంటే కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా ఎలాగూ అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డికి టికెట్ లభించనుండగా ఇదే హుస్నాబాద్ నుండి రెడ్డి సామాజికవర్గానికే సంబంధించిన అభ్యర్థులు దాదాపు బిజెపిలో కూడా ఉన్నారు.వారిలో సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులారెడ్డి హఠాత్తుగా టికెట్‌ను దక్కించుకున్న దరిమిలారెడ్డి సామాజికవర్గానికి చెందిన ఓట్లు చీల్చే ప్రమాదం ఉంటుంది.అలాగే బిజెపి అభ్యర్థిగా ప్రస్తుతం హుషారుగా ఓదార్పుయాత్రలు నిర్వహిస్తున్న జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డికి టికెట్ దక్కితే అలాగే గతంలో సిపిఐ నాయకుడిగా రాష్ట్రస్థాయిలో నాయకత్వం వహించిన కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి బిజెపి టికెట్‌ను పట్టుకుని వచ్చినా ఇవన్నీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రవీణ్‌రెడ్డి నష్టం రలిగించే అవకాశాలు ఉంటాయని చెప్పకతప్పదు.ఇదే జరిగిన పక్షంలో ప్రవీణ్‌రెడ్డి ఓట్లు చీలి బిఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీష్‌కుమార్‌కు సాధారణ ఎన్నికల్లో ఓట్లు లాభించే అవకాశాలు మెండుగా ఉంటాయని చెప్పకతప్పదు.ఈ నేపథ్యంలో బిజెపి పక్షాన దాదాపుగా కర్ణకంటి మంజులారెడ్డి దక్కించుకునే అవకాశాలు ఉంటాయని పుకార్లు షికారు చేస్తున్నాయి.

# వరద సహాయక చర్యలు చేపట్టండి

### ఎమ్మెల్యే, కలెక్టర్‌లు అధికారులకు సూచన



వరద ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్‌లు

**జహీరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో నీట మునిగిన ప్రాంతాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ శరత్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావులు పరిశీలించారు. పట్టణంలోని వసంత్ విహార్, ఇంద్రప్రస్థ తదితర ప్రాంతాలను కలెక్టర్, ఎమ్మెల్యేలు గురువారం పరిశీలించారు. సమస్య నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మున్సిపల్ అధికారులకు, ఇరిగేషన్ అధికారులకు, రెవిన్యూ అధికారులకు వివరించారు. ఇంద్ర ప్రస్థ సమీపంలో ఎస్కే వెంచర్‌లో వరద నీరు కిందికి పోకుండా నిర్మిస్తున్న కల్వర్టును తొలగించే పనులను పరిశీలించారు. వసంత్ విహార్ కాలనీలో వరద నీరు దిగువకు పోకుండా ఇరుకుగా నిర్మించిన కల్వర్టును పెద్దగా నిర్మించి నీరు దిగువకు పోయేలా చూడాలని ఆర్‌డిఓ వెంకారెడ్డిని ఆదేశించారు. వర్షపు నీరు కిందరక పోకుండా ఇతర ప్రాంతాలకు మళ్లించిన వెంచర్ నిర్వాహకులపై చర్యలు తీసుకుని ఆక్రమణలను తొలగించి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనుమతులు లేకుండా వెంచర్లు నిర్మిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తా చెదారం, చెట్లను తొలగించాలని మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు.

**సమస్యలు పరిష్కరిస్తాం : కలెక్టర్, ఎమ్మెల్యే**

జహీరాబాద్‌లో వరదకు గురైన ప్రాంతాలలో సహాయక చర్యలు చేపట్టాలని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆదేశాల మేరకు ముంపు ప్రాంతాలను పరిశీలించినట్లు కలెక్టర్ డాక్టర్ శరత్ పేర్కొన్నారు. పట్టణంలో వరద ప్రాంతాలను పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కలెక్టర్, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ వరద ప్రాంతాల్లోని సమస్యలు పరిష్కరించి రానున్న రోజుల్లో సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి చంద్రశేఖర్, ఆర్‌డిఓ వెంకరెడ్డి, మున్సిపల్ కమీషనర్ జి మల్లారెడ్డి, తహసీల్దార్ జె స్వామి, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సయ్యద్ మోహియొద్దిన్, గుండప్ప, విజయ్ కుమార్, అరుణ్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్, ఇరిగేషన్, వ్యవసాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.



జల కళ సంతరించుకొని పొంగి పొర్లుతున్న హల్దీ ప్రాజెక్టు

## పొంగి పొర్లుతున్న హల్దీ ప్రాజెక్టు

**వెల్దుర్తి, జులై21 ప్రభాతవార్త:** గత నాలుగు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో జనజీవనం స్తంభించింది. రోడ్లు, వీధుల గుండీ నీళ్ల ప్రవహిస్తుండటంతో ప్రజలు ఇబ్బందులను ఎదర్కుంటున్నారు. వర్షం ధాటికి మండలంలో 11 ఇండ్లు కూలిపోయాయని రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ జయభారత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలో వర్షం ధాటికి కూలిన ఇండ్లను రెవెన్యూ అధికారులు పరిశీలించారు. ఇందులో భాగంగా వెల్దుర్తి, బండపోచాన్‌పల్లి, ధర్మారం, ఎం. జలాల్‌పూర్, నెల్లూరు, మానెపల్లి గ్రామాలల్లో కూలిన ఇండ్లను పరిశీలించి నివేదికను పై అధికారులకు పంపామన్నారు. హకీంపేట శివారులో గల హల్దీ ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరడంతో జల కళను సంతరించుకొని పొంగి పొర్లుతుంది. దీని క్రింద 2900 ఎకరాల సాగు భూమి ఉండగా, ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హల్దీ ప్రాజెక్టు నిండటంతో గంటగంటకు ప్రవాహం పెరుగుతుండటంతో హల్దీవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఆయా గ్రామాల్లోని చెరువులు, కుంటలు నిండి మత్తడ్లు దూకుతున్నాయి. వర్షాలు ఇంకా రెండు రోజులు ఉండటంతో ప్రజలు భిక్కు భిక్కు మంటున్నారు. అత్యవసరం ఉంటేనే బయటకు వెళ్లాలని అధికారులు సూచించారు. ఏవైనా విద్యుత్ సమస్యలను ఉంటే వెంటనే తమకు తెలియజేయాలని విద్యుత్ ఏఈ వెంకటేశ్వర్లు సూచించారు. పలు గ్రామాల్లో పెంటిళ్లు, పూరి గుడిసెలు ఉండటంతో అవి కూలిపోయే అవకాశాలు ఉన్నాయని, తాము ఎలా ఉండాలని కొందరు అధికారులు, ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తున్నారు. ఇళ్లల్లోకి నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులను ఎదర్కుంటున్నామని, వర్షాలు ఇలాగే కొనసాగితే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇరిగేషన్ అధికారులు చెరువు కట్టలు తెగకుండా చూడాల్సి ఉండగా, ఇప్పటి వరకు అధికారులు ఏ చెరువు కట్టలను పరిశీలించిన దాఖలాలు లేవని, వెల్దుర్తిలోని దేవ తల చెరువు, కుడి చెరువు రెండు పెద్ద చెరువులు ఉండటంతో వాటి తూములు ధ్వంసం కావడంతో ఇప్పటికీ మరమ్మత్తులు చేయకపోవడం వల్ల రానున్న రోజుల్లో వాటి పరిస్థితి ఎలా ఉంటుందో అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చెరవ కట్టలకు గండ్లు పడితే పూడ్చి మరమ్మత్తులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# చినుకు మాట్టున కాలుష్య వ్యర్థజలాలు విడుదల

**- ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోని పీసీబీ అధికారులు**

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగరావు**



పరిశ్రమల నుండి వెలువడుతున్న కాలుష్య వ్యర్థాలు



రోడ్డుపై పారుతున్న కాలుష్య వ్యర్థ జలాలు

**గుమ్మడిదల, జులై 21, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలంలోని స్థానిక గుమ్మడిదల, బొంతపల్లి గ్రామాలల్లో అనేక పరిశ్రమలు ఉన్నాయి. అక్కడి గ్రామస్తులు జీవనం గడపాలంటే వారి ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టడం లాంటిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగ్‌రావు అధికారులపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం చేసుకోవడానికి పంటపొలాలు ఉన్న అవి పూర్తిగా కాలుష్యంతో నిండిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామంలో కొని రసాయన పరిశ్రమలు చినుకు పడితే చాలు పండగ చేసుకుంటున్నారు. బరితెగించి చినుకుమాటున కాలుష్య వ్యర్థ జలాలు వదులుతున్నారన్నారు. గ్రామ ప్రజలు ఎన్నిసార్లు అధికారులకు పరిశ్రమల వారికి మొర్ర పెట్టుకున్న పట్టించుకోకుండా వారి ఇష్టానుసారంగా రసాయన వ్యర్థ జలాలను వదులుతున్నారు. వర్షం పడితే చాలు వర్షంతో పాటు వ్యర్థ జలాలు రోడ్డుపై ఏరులై పారుతున్నాయన్నారు. రసాయన వ్యర్థ జలాలు భూమిని చీల్చుకుంటూ బయటకు వస్తుందన్నారు. దాదాపు ఆరు ట్యాంకర్ల బయటకు తీసుకెళ్లాల్సి ఉంటే కేవలం రెండు మూడు ట్యాంకర్లను బయటకు పంపుతూ మిగతా రసాయన వ్యర్థజాలలను గుట్టు చప్పుడు కాకుండా భూమిలో పాతిపెడుతున్నారని, అంతేకాకఉండా భూమిలోపల రసాయన వ్యర్థ ద్రవాలను పంపడంతో భూగర్భ భాగాన్ని పిప్పిచేస్తుందన్నారు. వర్షాకాలంలో చిన్న చినుకు వర్షం పడితే చాలు భూమిలో నుండి రసాయన ద్రవము బయటకు రావడం జరుగుతుందన్నారు. కంపెనీ యజమానులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని, ఏదో ఒకటి కబుర్లు చెబుతూ యధావిధిగా వారి పనులు చేస్తున్నారు. రాబోవు భవిష్యత్తు మనుగడను కాపాడాలంటే ఇప్పటి నుండి పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని రోగాల బారినపడకుండా ప్రజలను కాపాడాలని కోరారు. ఇప్పటికే బొంతపల్లిలోని త్రాగునీరు కాలుష్యమైందన్నారు. అధికారులు మాత్రం ఎందుకు పట్టంచుకోవడంలేదో ప్రజలకు అంతు చిక్కడం లేదన్నారు. ఇప్పటికైనా పిసిబి అధికారులు పట్టించుకొని కాలుష్యవ్యర్థ జలాలు వదిలే పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిచో కంపెనీల యందు ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

## యుద్ధ ప్రాతిపదికన మొక్కలు నాటాలి

**జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగార్వాల్**

**సిద్దిపేట, జులై 21, ప్రభాతవార్త :** 9వ విడత హరితహారంలో భాగంగా జిల్లాలో యుద్ధ ప్రాతిపదికన మొక్కలు నాటాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగార్వాల్ తెలిపారు. జిల్లా కలెక్టర్‌లో శుక్రవారం హరిత హారం,తోటల పెంపకంపై అన్ని మండలాల ఎంపిడిఓ,ఎంపిఓలు ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఈ యేడు 2010 ఎకరాల పండ్ల తోటల లక్ష్యాన్ని నిర్ధేంచినట్లు తెలిపారు. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు ఉన్న రైతులు మాత్రమే ఈ తోటల పెంపకానికి అర్హులన్నారు. మామిడి, కొబ్బరి,డ్రాగన్ ఫ్రూట్,జామ, సపోటా ఇలా కొన్ని రకాల తోటల పెంపకానికి ఉద్యానవనశాఖ అధికారులతో కలిసి రైతులను తోటల పెంపకానికి ప్రోత్సహించి ఇచ్చిన లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. 9వ విడత హరిత హారంలో ప్రభుత్వం జిల్లాలో సుమారుగా 21 లక్షల మొక్కల నాటాలనే లక్ష్యాన్ని నిర్ధేశించిందన్నారు. ఇప్పటి వరకు 7.82 లక్షల మొక్కలు మాత్రమే నాటారని విస్తరంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మొక్కలు నాటే ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. స్థానికంగా ఉన్న అటవీ శాఖ నర్సరీ నుంచి మొక్కలను దిగుమతి చేసుకోవాలన్నారు. ఎంపిడిఓలు హరితహారంలో ఇచ్చిన టార్గెట్‌ను చేరుకోవాలన్నారు. పాఠశాలల్లో మొక్కలు నాటే కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వాములను చేయాలన్నారు. ప్రతి ఇంటికి 6 మొక్కలను అందించాలన్నారు. పది రోజుల్లో హరితహారంలో మొక్కలు నాటే ప్రక్రియ పూర్తి చేయాలని అదేశించారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు 2023లో భాగంగా సెంట్రల్ టీం పర్యవేక్షణకు ఎప్పుడైనా వస్తారని పబ్లిక్ టాయిలెట్స్,ఇంకుడు గుంత, పారిశుద్ధ్య ఇలా అన్నిటికి సిద్ధం కావాలన్నారు. సమావేశంలో గడా అధికారి ముత్యంరెడ్డి, డిఆర్డీఎ పిడి చంద్రమోహన్‌రెడ్డి, డిఎఫ్ఓ శ్రీనివాస్,జడ్పీ సీఈవో రమేష్, డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి, డిఎఓ శివప్రసాద్, డిహెచ్ఓ సునీత, డిపిఓ దేవికిదేవి తదితరులు పాల్గొన్నారు.

### కొత్త పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్

# విధాన సాధనే లక్ష్యం

**టిపిటిఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి**



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కొత్త పింఛన్ విధానం రద్దు చేసి పాత పింఛన్ విధానం సాధనే లక్ష్యంగా జాయింట్ ఫోరం ఫర్ రెస్టోరేషన్ అఫ్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్(జెఎ ఫ్ఆర్ ఓపిఎస్) జాతీయ స్థాయిలో ఐక్య వేదిక ఏర్పడిందని టిపిటిఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు జి.తిరుపతిరెడ్డి అన్నారు. జాయింట్ ఫోరం ఫర్ రెస్టోరేషన్ అఫ్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (జెఎఫ్ఆర్ఓపిఎస్) అధ్వర్యంలో జూలై 23న హైదరాబాద్‌లో జరిగే కన్వెన్షన్ సంబంధించిన పోస్టర్, కరపత్రాలను ప్రభుత్వ ఉన్నత పాఠశాల అవరణలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 2004 జనవరి 1 తర్వాత నియామకమైన ఉద్యోగులందరికీ కొత్త పెన్షన్ విదానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. 2004 జనవరి 1 తర్వాత నియామకమైన ఉద్యోగులందరికీ గతంలో వలే జిపిఎఫ్ సదుపాయాన్ని పునరుద్దరించి వారి నుంచి వసూలు చేసిన సొమ్మును వడ్డీతో సహా కలిపి వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు. డిమాండ్ల సాధనకు కేంద్ర,. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఐక్యత సాధన కోస ం పోరాటం ఉధృతం చేసేలా (జెఎఫ్ అర్ఓపిఎస్) తెలంగాణశాఖ అధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఐక్య సదస్సు 23న సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లి హైదారాబాద్‌లో నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు విజేందర్‌రెడ్డి, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజిరెడ్డి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, నాయకులు అర్.పద్మయ్య,సమ్మయ్య,దేవరాజు,చంద్రశేఖర్,జనార్ధన్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, మల్లయ్య, శివాజీ, కృష్ణ, కొమ్ము కనకరాజు, యాదగిరి, నరేష్, సుధాకర్‌రెడ్డి, గిరి, శివరాజం, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## జగదాంబికా అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు

### మొత్తం ఆదాయం రూ.12,83,423. ప్రభుత్వం అందజేసింది రూ. 10 లక్షలు.



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న దేవాలయ కమిటీ సభ్యులు

మెహిదీపట్నం, జులై 21, ప్రభాతవార్త : గోల్కొండ జగదాంబిక అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపును శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్ ఆరెల్ల జగదీష్ యాదవ్, ఈ.ఓ శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో లెక్కించారు. ఇప్పటి వరకు హుండీ ఆదాయాన్ని నాలుగు సార్లు లెక్కించడం జరిగిందని తెలిపారు. మెదటి సారి రూ.2 లక్షల 38 వేల 695, రెండవ సారి రూ. 3 లక్షల 97 వేల 453, మూడవసారి రూ.4 లక్షల 475, సాలుగవ సారి రూ.2 లక్షల 46 వేల 800 రూపాయలు కాగా మొత్తంగా నాలుగుసార్ల హుండీ ఆదాయం రూ.12 లక్షల 83 వేల 423 రూపాయలు రావడం జరిగిందని తెలిపారు. బోనాల ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 లక్షలను అందజేశారని వివరించారు. ఈ హుండీ లెక్కింపులో దేవాలయ ఇన్‌స్పెక్టర్ సురేందర్, దేవాలయ ప్రొఫెషనల్ వర్కర్స్ ప్రెసిడెంట్ సాయిబాబాచారి, జగ్గూ యాదవ్, మహంకాళి అమ్మవారి పూజారి సురేష్ వారిలు ఉన్నారు.

## ఎప్పటికప్పుడే ప్రజా సమ్యస్యల పరిష్కారం

### కార్పొరేటర్ సామలహేమ



జలమండలి అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సామలహేమ

సికింద్రాబాద్, జూలై 21 ప్రభాతవార్తః ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడే పరిష్కరిస్తున్నామని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామలహేమ తెలిపారు. డివిజన్‌లోని ఇందిరానగర్ కాలనీ, సీతారామ్‌నగర్ లో పర్యటించి ఇక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాలలో కొన్ని రోజులుగా తాగునీరు సక్రమంగా రావడం లేదని, మరికొన్నిసార్లు తక్కువ ప్రెజర్‌తో వస్తున్నాయని కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఆమే జలమండలి అధికారులతో మాట్లాడి పిలించారు. స్థానికులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను వారికి వివరించారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, వారి తాగునీటి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఇక్కడ సీసీరోడ్డు కూడా మంజూరైందని, త్వరగా తాగునీటి సమస్య పరిష్కారం అయితే వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని కార్పొరేటర్ సామలహేమ తెలిపారు. ఈ కార్యాక్రమంలో జలమండలి డీజీఎం వై. కృష్ణ, మెనేజర్ అన్విత్, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## బహుళ జాతి కంపెనీల్లో యువకులకు ఉపాధి అవకాశాలు : మన్నెక్రిషాంక్



6వ వార్డు డైమండ్ పాయింట్‌లో 11వ కేఫ్ పాలిటిక్స్‌లో మాట్లాడుతున్న మన్నె క్రిషాంక్ తదితరులు

అడ్డగుట్ట, జూలై 21 ప్రభాతవార్త: బహుళ జాతి కంపెనీల్లో కోట్లాది పెట్టుబడులు పెట్టి యువతకు లక్షలాది ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఐటీ మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మన్నె క్రిషాంక్ తెలిపారు. శుక్రవారం కంటోన్మెంట్ 6వ వార్డులోని డైమండ్ కేఫ్ వద్ద నిర్వహించిన 11వ కేఫ్ పాలిటిక్స్‌లో పాల్గొని రాజకీయాల్లో యువత పాత్ర,ప్రాధాన్యత, బహుళ జాతి కంపెనీల్లో ఉపాధి అవకాశాల ప్రాధాన్యతపై చర్చించారు. విద్యావంతులైన యువతి, యువకులు స్థానిక సమస్యలు, రాజకీయాల గురించి చర్చించేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు విజయ్,గోపి, జయశ్రీకాంత్, సాయి, యశ్వంత్,నరేశ్, పరశరామ్, కర్ణాకర్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్, జూలై21 ప్రభాతవార్త: బాచుపల్లి సబ్‌స్టేషన్ మరమ్మత్తుల కారణంగా 11కేవీ ఫీడర్ల పరిధిలోని ప్రాంతాలలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ అధికారులు పత్రికా ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని ఎస్ఎల్‌జి, ఏసీ టైర్, మల్లంపేట్, నిజాంపేట్, సాయినగర్ ఫీడర్ల పరిధి సాయినగర్, ఆర్‌జీకే, బాచుపల్లి గ్రామం, ఇందిరానగర్, కేజీఎం విల్లాస్,ఎస్‌వీఎస్ అబర్డా, ఎస్‌ల్‌జీ ఆసుపత్రి ప్రాంతాల్లో ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ ఉండదు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించానలి అధికారులు కోరుతున్నారు.

## మణిపూర్ ఘటనపట్ల ప్రభుత్వాలు వెంటనే రాజీనామా చేయాలి

సికింద్రాబాద్, జూలై 21 ప్రభాతవార్తః మహిళల పట్ల కనీస గౌరవం లేకుండా ఇద్దరు మహిళలను నడిరోడ్డుపై వివస్త్రలను చేసి వీడియోలు తీస్తు ఊరేగిస్తుంటే కల్పించుకోని సభ్య సమాజం సిగ్గుపడాలని, పట్టించుకోని ప్రభుత్వాలు వెంటనే రాజీనామ చేసి రాష్ట్రపతి పాలన విధించాలని వైఎస్ఆర్‌సీపీ సికింద్రాబాద్ ఇంచార్జి శిల్వాచారి డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రం తగలబడి పోతుంటే గిరిజన సామాజిక వర్గాన్ని అణిచివేతకు గురుచేస్తూ జరిగిన అన్యాయాన్ని ప్రపంచానికి తెలియనీయకుండా బీజేపీ ప్రభుత్వం రాక్షస రాజకీయానికి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మణిపూర్ మహిళలకు జరిగిన దారుణానికి స్పందిస్తూ శిల్వాచారి మీడియాతో మాట్లాడుతూ గోధ్ర అల్లర్లలో ఒక మహిళపై 10 మంది అత్యాచారం చేసిన నిందితులను గుజరాత్ ప్రభుత్వం క్షమాభిక్ష పెట్టి వారిని వదిలివేయడం జరిగిందన్నారు. 80 రోజులుగా మణిపూర్ రగిలిపోతున్నా ఈశాన్య రాష్ట్రాలకు ఇంచార్జిగా ఉన్న మంత్రి కిషన్‌రెడ్డి ఏఒక్క రోజు స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రధానమంత్రి మోడీ కేవలం కొన్ని సెకెండ్లు మాత్రమే మాట్లాడి దేశం సిగ్గుపడే చర్యగా అభివర్ణించినప్పటికి తీసుకోవాల్సిన చర్యలు మాత్రం తీసుకున్నట్లు కనిపించడం లేదని తెలిపారు. ఇలాంటి ఘాతుకాలు మరోసారి జరుగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఉచితంగా గొడుగుల పంపిణీ

నాంపల్లి, జూలై 21 ప్రభాతవార్త : తమ ఖాతాదారులకు, ఇతర కస్టమర్లకు పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక విభిన్న సేవలందిస్తున్న నగరంలోని తిరుమల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రస్తుతం నిర్విరామంగా కురుస్తున్న భారీవర్షాల కారణంగా వర్షంలో వారు తడవకుండా ఉండేందుకు ఉచితంగా గొడుగులను కొంతమంది తమ ఖాతాదారులకు బ్యాంక్ సీఈఓ నంగునూరి చంద్రశేఖర్ బ్యాంకు అడ్వకేట్లు, సిబ్బందితో కలిసి పంపిణీచేసి మాట్లాడుతూ కస్టమర్లకు ఉత్తమ సేవల్లో భాగంగా ఐటీవల ఏటిఎం సదుపాయాన్ని ప్రారంభించినట్లు, త్వరలో మేడిపల్లి, ఉప్పల్‌లలో నూతన శాఖలతోపాటు మొబైల్ బ్యాంకింగ్ సదుపాయాన్ని ప్రారంభించనున్నట్లు, ఖాతాదారులు, ఇతర కస్టమర్లు ఆయా సేవలను సద్వినియోగపరచుకోవాలని నంగునూరి సూచించారు.

## వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే

చిక్కడపల్లి, జూలై 21 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల బస్తీల్లోకి వర్షపు నీరు రావడంతో బస్తీవాసులు ఎదుర్కొం టున్న ఇబ్బందులను తెలు సుకునేందుకు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ శుక్రవారం జీహెచ్ఎంసి నాలా రిటైనింగ్ వాల్ అధికారి శ్యామ్‌సుందర్, బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహ, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేశ్‌కుమార్‌తో కలిసి పర్యటించారు. స్థానికులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి విపత్కరపరిస్థితైనా అధిగమించేందుకు తాము, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందని భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ నేతలు ముఠానరేశ్, ప్రధాన కార్యదర్శి పోతుల శ్రీకాంత్, ఆకుల శ్రీనివాస్, సరస్వతి, పి.రాజ్‌కుమార్, ఇస్త్రారి, విఠల్, హెచ్.హనుమంతు, పి.సుధాకర్, శ్రీనివాస్, ముఠారామ్‌రాజ్, సుజాత, బస్తీవాసులు మెరుగు శ్రీనివాస్ యాదవ్, కనకరాజ్, లింగం, టిస్టాల్ శివ తదితరులు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్లపై చూపే శ్రద్ధ ప్రజల ప్రాణాలపై లేదు

### టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షు పి.సాయిబాబా

ధర్నాచౌక్, జూలై 21, ప్రభాతవార్త: జీహెచ్ఎంసీ అధికారులకు పన్నుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రజల ప్రాణాలపై లేదని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఆరోపించారు. శుక్రవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాల వాసులు, హుస్సేనాగర్, మూసీ పరీవాహక ప్రజలు అరచేతులలో ప్రాణాలు పెట్టుకుని బతుకుతూ ఉంటే కనీసం ప్రభుత్వం ఎటువంటి సహాయ చర్యలు చేపట్టలేదని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో వర్షాకాలం వచ్చిందంటే మోరీలు, నాలాలు నిండి పోయి, నగర వాసుల నరకం అనుభవిస్తూ ఉంటే ముఖ్యమంత్రి ఫాంహౌస్‌లో, మున్సిపల్ మంత్రి ఇంట్లో కూర్చుంటున్నారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ హయాంలో చంద్రబాబునాయుడు వర్షాకాలం వచ్చేముందే నాలాలు పూడికతీత తీయించి, ప్రజలను అప్రమత్తం చేయటమే కాకుండా లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేవారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, వై.ఎల్.నర్సింహాగౌడ్, యాదగిరి, నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.

## కొట్టారని పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. రిమాండ్‌కు పంపారు

మెహిదీపట్నం, జులై 21, ప్రభాతవార్త : కొట్టారని పోలీసులకు ఫిర్యాదు చేస్తే..తమనే రిమాండ్‌కు పంపించారు. బాధితుల ఫిర్యాదును తీసుకోకుండా బార్ నిర్వాహకులకు అనుకూలంగా ఫిర్యాదును రాసి సంతకాలు తీసుకున్న ఆసిఫ్‌నగర్ పోలీసులపై బాధితుల బంధువులు సౌత్‌వెస్ట్ జోన్ డీసీసీ కిరణ్‌కారేకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితుల బంధువు మనోజ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. సోమవారం రోజున తన బంధువులు గుడిమల్కాపూర్‌లోని కనకదుర్గా బార్ అండ్ రెస్టారెంటుకు వెళ్లారని, మద్యం సేవించిన కొద్ది సేపటికి పాన్‌డబ్బా ఎక్కడుందని బార్‌లో పనిచేస్తున్న యువకుడిని అడగగా వినిపించుకోకుండా వెళ్లాడని తెలిపారు. ఈ విషయంపై బార్ నిర్వాహకులకు తమ బంధువులకు ఘర్షణ జరిగిందన్నారు. విషయం తెలుసుకున్న పవన్ కుమార్ యాదవ్ బార్‌లోకి వెళ్లి అడుగుతుండగానే బార్ నిర్వాహకులు, యజమాని పవన్ తమ బంధువులపై కర్రలతో విక్షణ రహితంగా దాడులకు దిగారని తెలిపారు. ఈ సంఘటనపై ఆసిఫ్‌నగర్ పోలీసులకు బార్ నిర్వాహకులైన 8 మందిపై ఫిర్యాదు చేశామన్నారు.

## మోడీ రామ రాజ్య పాలన మహిళలకు ప్రమాదకరంగా మారింది

### ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపణ



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సుధాకర్

సైఫాబాద్, జులై 21 ప్రభాతవార్త: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రామరాజ్య పాలన మహిళలకు ప్రమాదకరంగా మారిందని, బిజెపి పాలిత మణిపూర్ రాష్ట్రంలో గిరిజన మహిళలపై జరిగిన సామూహిక అత్యాచారం ఇందుకు ఉదాహరణ అని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపించారు. మణిపూర్‌లో ఇద్దరు మహిళలపై సామూహికంగా అత్యాచారం చేసి నగ్నంగా ఊరేగించిన పాశవిక ఘటన, రావణకాష్టంలా రగులుతున్న హింసాకాండకు ప్రధాని మోదీ, హోం శాఖ మంత్రి అమిత్‌షాలు బాధ్యత వహించి, మణిపూర్ సిఎం బీరెన్‌సింగ్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కోర్ కమిటీ సభ్యులు శోభన్ భూక్యా, సోలోమన్‌రాజ్, నాయకులు టి.రాకేష్‌సింగ్, ఆఫసబేగం, రుద్రాక్ష మల్లేష్, సర్దార్ రణధీర్‌సింగ్‌రానా తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు నిర్లక్ష్యం వల్లనే 50 ఇళ్లు నీటమునిగాయి

### హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, జులై 21 ప్రభాతవార్త: ఆదర్శనగర్ బస్తీలోకి చేరిన నాలా నీరుపై మూడు నెలల క్రితమే అధికారుల దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందని కాని సమస్యను పరిష్కరించడంలో అధికారులు విఫలం చెందారని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ ఆరోపించారు. నాలాలోని వ్యర్థాలను ఇరిగేషన్ అధికారులు తొలగించకపోవడం వల్లనే బస్తీలోకి నీరు ప్రవహించిందని, ఇరిగినేషన్ అధికారులు వ్యర్థాలను తొలగించకుండా చేసిన పనులకు బిల్లులు తీసుకుంటున్నారని ఆమె చెప్పారు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే లోతట్టుగా ఉన్న ఆదర్శ నగర్ బస్తీలో 50 ఇళ్ళు నీట మునిగి ప్రజలు అనేక ఇబ్బందులకు గురైనారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం తగ్గకపోవడంతో ఈ 50 కుటుంబాలకు కేశవ మెమోరియల్ హైస్కూల్‌లో పునరావసం కల్పిం చడం జరిగిందన్నారు. ఈ బస్తీని సందర్శించడానికి వచ్చిన జిహెచ్ఎంసి, జల మండలి అధికారులను కార్పోరేటర్ ప్రశ్నించడం జరిగింది.

## తెలంగాణ బిజెపి అధ్యక్షులు కిషన్‌రెడ్డితో కలిసి నడుద్దాం : గజ్జల యోగానంద్



కిషన్‌రెడ్డితో యోగానంద్

కెపిహెచ్‌బి కాలనీ, జులై 21, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం సాదిద్దాంమని శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే గజ్జల యోగానంద్ పిలుపునిచ్చారు. తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా జి.కిషన్‌రెడ్డి శుక్రవారం స్థానిక నాంపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. మొదట చారి మ్మినార్‌లోని శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంబర్‌పేట్‌లోని జ్యోతిరావు ఫూలే విగ్రహానికి నివాళులు అర్పించారు. అక్కడి నుండి బషీర్‌బాగ్‌లోని శ్రీ కనకదుర్గ అమ్మవారి అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తరువాత ట్యాంక్‌బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అమర వీరుల స్థూపం గన్‌పార్క్ నుండి ర్యాలీగా కదిలి నాంపల్లిలోని బిజెపి కార్యాలయానికి చేరుకున్న అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే గజ్జల యోగానంద్, శేరిలింగంపల్లి అసెంబ్లీ నాయకులతో, కార్యకర్తలతో భారీ ర్యాలీగా వెళ్ళి జి.కిషన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. కిషన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, పార్టీకోసం, పార్టీ సిద్ధాంతాల కోసం పని చేసే కార్యకర్తలకు భారతీయ జనతా పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని యోగానంద్ తెలిపారు.

## ప్రపంచానికి తీరనిలోటు

చిక్కడపల్లి, జూలై 21 ప్రభాతవార్త: స్వరకర్త డాక్టర్ మహాభాష్యం చిత్తరంజన్ మృతి సంగీత ప్రపంచానికి తీరనిలోటని సుప్రసిరి ఆర్ట్స్ అసోసియేషన్ అధినేత్రి, ప్రముఖ గాయని వికె. దుర్గ అన్నారు. చిత్తరంజన్ 1971లో ఆలిండియా రేడియో స్వరకర్తగా చేరి అనేక భారతీయ భాషలలో సంగీత పాటలను అందించారని, ఎందరో గాయకులకు మార్గదర్శిగా నిలిచారని, లలిత సంగీతం 80 సంగీత సరస్వత మలయమారుతలు, శ్రీ చిత్తరంజనం-కీర్తనల సమాహారం, సుబ్రహ్మణ్యతత్వం, లలిత సంగీత సౌరభం వంటి పుస్తకాలను వెలుగులోకి తీసుకువచ్చారన్నారు.

## బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

### తెలంగాణ శాసనమండలి ఉపసభాపతి బండ ప్రకాష్



సభలో ప్రసంగిస్తున్న బండప్రకాష్, దైవజ్ఞశర్మ, ఎం.లక్ష్మి, శివనరసింహన్

నాంపల్లి, జూలై 21 ప్రభాతవార్త : తెలంగాణ ప్రజలు ప్రాచీనకాలం నుండి బోనాల పండుగని ఎంతో భక్తిశ్రద్ధలతో ఆషాఢ మాసంలో హైదరాబాద్‌లో, శ్రావణ మాసంలో రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ప్రజలు అక్కడా అమ్మవారికి బోనం సమర్పించి ఆట పాటలతో, పోతరాజుల విన్యాసాలతో, ఫలహార బండ్ల, తొట్టెల ఊరేగింపులతో కలిసికట్టుగా జరుపుకొంటున్న బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీకని, తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత బోనాల పండుగను రాష్ట్రపండుగగా గుర్తించి ప్రభుత్వపరంగా నిర్వహిస్తున్నామన్న తెలంగాణ శాసనమండలి ఉపసభాపతి బండ ప్రకాష్ రాష్ట్రవ్యాప్తంగా భారీవర్షాలు కురుస్తున్నా ప్రజలు లెక్కచేయకుండా యావత్ తెలంగాణ బోనమెత్తుతూ ఆధ్యాత్మికతను చాటుతోందని అన్నారు. ఉజ్వల సాంస్కృతిక, సామాజిక, స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో బోనాల పండుగను పురస్కరించుకొని సీనియర్ పాత్రికేయుడు నూనె సత్యనారాయణ యాదవ్ (సతీష్) నేతృత్వంలో సంస్థ అధ్యక్షురాలు ఎం.లక్ష్మి పర్యవేక్షణలో, సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ సభాధ్యక్షతన జరిగిన తెలంగాణ బోనాల అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బండ ప్రకాష్ గౌరవ అతిథులు శివనరసింహన్ స్వామి, బి.బాలరాజు ముదిరాజ్, డా. వీరభోగ వసంతరాయులు, వినోదిని, ఎం.లక్ష్మి తదితరులతో కలిసి తెలంగాణ బోనాల అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 15మందిని ఘనంగా సత్కరించారు.

## కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయంలో బోనాలు ఉత్సవాలు

చిక్కడపల్లి, జూలై 21 ప్రభాతవార్త: అమ్మవారి ఆశీస్సులతో ఉద్యోగులు, సిబ్బంది సుఖసంతోషాలతో ఉండాలని రాష్ట్ర కార్మిక శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్ అన్నారు. శుక్రవారం కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ఆవరణలో దుర్గాభవానీ అమ్మవారి ఆలయం వద్ద నిర్వాహకులు సుధీర్, సత్యనారాయణ ఆధ్వర్యంలో బోనాలు ఉత్సవాలు వైభవోపేతంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్మిక శాఖ అదనపు కమిషనర్ గంగాధర్, డిప్యూటీ కమిషనర్ నీలమ్మ తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు. కార్మిక శాఖ ఉద్యోగులంతా సంతోషంగా ఉండాలని, రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని, ప్రజలు, ఉద్యోగులు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

### ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : తలసాని సాయికిరణ్ యాదవ్

అడ్డగుట్ట, జూలై 21 ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సికింద్రాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్ తెలిపారు. రామచంద్రయ్య అనే వ్యక్తికి మెరుగైన వైద్యం ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 2 లక్షల చెక్కును శుక్రవారం మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో లబ్ధిదారునికి ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పోరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేసి అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్న ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కిందన్నారు.

## ఏసిపి కస్తూరి శ్రీనివాస్‌ను అభినందించిన దిడ్డి రాంబాబు



హైదరాబాద్,జులై 21 ప్రభాతవార్త : కాచిగూడ ఎసిపి కస్తూరి శ్రీనివాస్‌ను శుక్రవారం జిహెచ్ఎంసి మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు అభినందించారు. ఉస్మానియా యూనివర్సిటీలోని ఎసిపి కార్యాలయంలో కస్తూరి శ్రీనివాస్‌ను దిడ్డి రాంబాబు కలుసుకొని శాలువ, పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ కాచిగూడ ఎసిపిగా శ్రీనివాస్ సమర్థవంతుడైన అధికారని పేర్కొన్నారు.

## కెసిఆర్ పథకాలు దేశంలోనే అదర్శంగా నిలిచాయి

### మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా రూ.2.50 లక్షల ఎల్‌ఓసి పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

కంటోన్మెంట్, జూలై 21 ప్రభాతవార్త: తెలంగాణలో ముఖ్య మంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. అంజయ్య నగర్ నివాసి కమల్ కుమార్ అనారోగ్యంతో బాధపడుతున్న మెరుగైన వైద్యం కోసం ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2.50 లక్షల ఎల్‌ఓసి పత్రాన్ని శుక్రవారం లబ్ధిదారుడికి ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం విషయంలో అనేక విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ముప్పిడి మధుకర్, పోచయ్య, తిరుపతి, ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**ముంపు ప్రాంతాల పర్యవేక్షణ..** 5 రోజుల పాటు కురుస్తున్న భారీ వర్షాలతో ముంపునకు గురైన పరివాహక ప్రాంతాలను శుక్రవారం 6వ వార్డులోని రామన్నకుంట, సాయిల్ కాలనీ, జయనగర్ పరిసర ప్రాంతాల్లో మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్‌తో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో ముప్పిడి మధుకర్, సుందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే



ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద్

పేట్‌బషీరాబాద్, జూలై 21 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి లోతట్టు ప్రాంతాలైన స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీ,మీనాక్షి ఎస్టేట్‌లలో శుక్రవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వరద నీరు నిలువకుండా చూడాలని, ఎస్ఎన్‌డీపీ ద్వారా చేపడుతున్న నాలా నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నాలా నిర్మాణం ద్వారా వరద ముంపుకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. అదే విధంగా చుట్టుపక్కల ప్రాంతాల్లో ముంపుకు గురవుతున్న వరద నీటిని మళ్ళించడానికి రూ.2.40కోట్ల నిధులతో త్వరలోనే కాలువ నిర్మాణ పనులు చేపట్టబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ చెన్నారెడ్డి, ఈఈ కృష్ణచైతన్య, డీఈఈ పాపమ్మ, ఏఈ సురేందర్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

### దూలపల్లిలో పర్యటించిన ఎమ్మెల్యే.

**కొంపల్లి..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి ప్రధాన రహదారిపై నిర్మిస్తున్న నాలా నిర్మాణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఎగువ నుంచి వస్తున్న వరదనీటి ప్రవాహాన్ని మళ్ళించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కొంపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో ప్రజల సహాయార్థం కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. వరద నీరు, పారిశుద్ధ్యం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొనే ప్రజలు 084-182-33108, 1-800-425-7590నెంబర్లకు సంప్రదించాలి. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, పాక్స్‌చైర్మన్ నరేందర్‌రాజు, మున్సిపల్ వైస్‌చైర్మన్ గంగయ్యనాయక్,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని రాజకీయ పార్టీలు వచ్చే ఎన్నికల్లో 50శాతం టికెట్లు కేటాయించాలి

### జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం



మాట్లాడుతున్న గుజ్జ సత్యం తదితరులు

హైదరాబాద్, జులై 21 ప్రభాతవార్త: పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి బిసిలకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు వచ్చే ఎన్నికల్లో 50శాతం టికెట్లు కేటాయించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. ఈ మేరకు కాచిగూడలోని అభినందన్ హోటల్లో రాష్ట్ర బీసీ కోర్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం మాట్లాడుతదూ బీసీ బడ్జెట్‌ను రూ. 2లక్షల కోట్లకు పెంచాలని కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి రూ. 2లక్షల కోట్లతో ప్రత్యేక అభివృద్ధి పథకం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. మన రాష్ట్రంలో మన పాలన తెచ్చుకుందాం ఓటు మనదే సీటు మనదే మేమెంతో మాకంత దక్కాల్సిందే అన్నారు. అగ్రకుల ఆదిపత్య పాలనకు చరమ గీతం పాడుదాం అంటూ నినాదాలు చేశారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వానికి ఇన్నాళ్ళు రెడ్ల ద్వార దొరల ద్వార అధికారాన్ని చేతికించుకున్నాయన్నారు. ఇప్పుడు మరో సారి బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకొని మరొకసారి అధికారంలో రావాలనుకున్న కుట్రలో భాగంగానే ఈ ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు మరోసారి బీసీ వాదాన్ని ఎత్తుకున్నారని మీ ఆటలు ఇక చెల్లవన్నారు. కన్వీనర్ లాల్ కృష్ణ మాట్లాడుతూ బిసిలకు పారిశ్రామిక పాలసీలో 50 శాతం కోటా ఇవ్వాలని, హైకోర్టు, సుప్రీం కోర్టు బడ్జిల నియామకంలో ఎస్సీ, ఎస్టీ బిసి రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని ప్రైవేట్ రంగంలో ఎస్సీ, ఎస్టీ బిసిలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ఆద్వర్యంలో వచ్చే నెల 8న వేలాది మందితో ఛలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు అనంతయ్య, ఉపాధ్యక్షులు చౌటుపల్లి సురేష్, మీడియా కో ఆర్డినేటర్ జలపల్లి కిరణ్, పండరినాథ్, జిల్లా అధ్యక్షులు మురళితో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఉచిత విద్యా కోసం అడ్మిషన్లు అందచేసిన చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్



బేగంబజార్, జూలై 21ప్రభాతవార్త: నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా ఇంటర్, డిగ్రీ, పిజి కోర్సులకు ధరఖాస్తు చేసుకున్న విద్యార్థినీ, విద్యార్థులకు గడ్డం గంగాధర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో అడ్మిషన్లు అందచేశారు.విద్యాశాఖ ఫలితాల తరువాత మొదటి, రెండవ, మూడ ధపా ఇంటర్, డిగ్రీ, పిజి విద్యార్థినీ, విద్యార్థులకు ధరఖాస్తులు చేసుకున్న అడ్మిషన్లు అంద చేయడం జరిగిందని బిఆర్ఎస్ నాయకులు, గడ్డం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. దూల్‌పేట్, మంగళ్‌హాట్, జాంబాగ్, బేగంబజార్ ప్రాంతాల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. అడ్మిషన్లు పొందిన విద్యార్థులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌ను శాలువ కప్పి సన్మానించారు.

## నీలోఫర్ ఆసుపత్రి వద్ద రోగులకు సహాయకులకు అన్నదానం



అన్నదానం చేస్తున్న టిఎన్‌జిఓ జిల్లా అధ్యక్షులు డాక్టర్.ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ

అఫ్జల్‌గంజ్, జూలై 21 ప్రభాతవార్త: టిఎన్‌జిఓ యూనియన్, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎం.ఎన్.జె క్యాన్సర్, నీలోఫర్ ఆసుపత్రి వద్ద రోగులకు సహాయకులకు డాక్టర్, సేవరత్నా, టి.ఎన్. జి.ఓ అధ్యక్షులు ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్, జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు కుర్రాడు శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి బి.శంకర్, నరేష్‌కుమార్, క్యాన్సర్ ఆసుపత్రి సిబ్బంది బి.శివ కుమార్, చంద్రశేఖర్, సుదర్శన్, అబ్దుల్ ముజీబ్, పి.ఆర్.ఓ మహమ్ముద్ వహీద్ తదితరులు పాల్గొన్నారు. పేదవారికి ఆసుపత్రిలో అన్నదానం చేస్తున్నారు. మున్ముందు మరిన్ని సేవలు చేయనున్నట్లు తెలిపారు.

### హైదరాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌ను కలిసిన టిఎన్‌జిఓ హైదరాబాద్ జిల్లా ప్రతినిధులు

హైదరాబాద్ జిల్లా నూతన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని హైదరాబాద్ జిల్లా టి.ఎన్.జి.ఓ అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీతోపాటు జిల్లా కార్యవర్గసభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టిఎన్‌జిఓ అధ్యక్షులు ముజీబ్ హుస్సేనీ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి దృష్టికి పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలతోపాటు, పాత కలెక్టర్ ప్రాంగణంలో టి.ఎన్.జి.ఓ సంఘం భవనం కోసం మంజూరు విషయమై చర్చించారు. జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, సభ్యులు వైదిక్‌శాస్త్రి, శంకర్, ముఖీమ్ పాల్గొన్నారు.



కూడవెల్లి వాగులో చేరిన వరదనీరు

## జలకళ సంతరించుకున్న కూడవెల్లి వాగు

**మిరుదొడ్డి, జూలై 21, ప్రభాతవార్త :** నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలో ప్రవహిస్తున్న కూడవెల్లి వాగు నిండుకుండలా మారి జలకళ సంతరించుకుంది. కురుస్తున్న వర్షాలకు ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరదనీటితో మిరుదొడ్డి శివారులో కూడవెల్లి వాగుపై నిర్మించిన పాత బ్రిడ్జి లెవల్‌కు చేరుకొని ఉధృతంగా ప్రవహిస్తుంది. కూడవెల్లి వాగుపై నిర్మించిన అన్ని చెక్‌డ్యాంలను దాటుకుంటూ ఎగువ మానేరు వైపుకు ప్రవహిస్తుంది. అలాగే మిరుదొడ్డిలోని పెద్ద చెరువుతోపాటు అక్బర్‌పేట- భూంపల్లి మండల పరిధిలోని అయా గ్రామాల్లో ప్రధాన చెరువులు, కుంటల్లోకి నీరు చేరి నిండుకుండలా కనిస్తున్నాయి. కురుస్తున్న వర్షాలతో చెరువులు కుంటలు నిండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వన్ టౌన్ సిఐగా కృష్ణారెడ్డి బాధ్యతల స్వీకరణ



సీపీ శ్వేతకు పూల మొక్కను అందిస్తున్న వన్‌టౌన్ సీఐ కృష్ణారెడ్డి

**సిద్దిపేట రూరల్, జూలై 21, ప్రభాతవార్త :** సిద్దిపేట పట్టణ వన్ టౌన్ సీఐగా వై.కృష్ణారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా పనిచేసిన బిక్షపతి బదిలీ కాగా ఆయన స్థానంలో మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట సీఐ కృష్ణారెడ్డి వచ్చారు. ఈ మేరకు నూతనంగా వన్ టౌన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణారెడ్డి సీపీ కార్యాలయంలో సీపీ శ్వేతను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు. అనంతరం సీఐ కృష్ణారెడ్డిని అభినందించిన సీపీ శ్వేత వన్ టౌన్ పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా విధులు నిర్వహించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలని సూచించారు.

## జీతాలు పెంచాలంటూ ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల సమ్మె



ఆందోళన చేస్తున్న ఆర్టీసీ అద్దె బస్సుల డ్రైవర్లు

**సిద్దిపేట రూరల్, జూలై 21, ప్రభాతవార్త :** ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల జీతాలు పెంచాలని లేనియెడల సమ్మెను ఉధృతం చేస్తామని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్ హెచ్చరించారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లు సమ్మెకు దిగారు. అద్దె బస్సుల ఓనర్స్ వెంటనే స్పందించి వేతనాలు పెంచి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలన్నారు. ఏడాదికి రెండు జతల బట్టలు,పిఎఫ్, ఈఎస్ఐ, రూ.20 లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. అద్దె బస్సు డ్రైవర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో పి.శ్రీనివాస్, ఎన్.శ్రీనివాస్, ఖలీల్, లింగం పాల్గొన్నారు.

## మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడిగా స్వామిగౌడ్



మోకుదెబ్బ నూతన అధ్యక్షుడు స్వామిగౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, జూలై 21, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా మోకుదెబ్బ రెండో మహాసభలు రాయపోల్ మండలంలోని జీఎల్‌ఆర్ గార్డెన్‌లో నిర్వహించారు. మహాసభలలో గౌడ కులస్తుల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ చేసి అనంతరం నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా మోకుదెబ్బ అధ్యక్షులుగా మండలానికి చెందిన పచ్చిమడ్ల స్వామిగౌడ్, గౌరవాధ్యక్షుడిగా రణం శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా తాళ్లపల్లి రాజుగౌడ్, కార్యదర్శులుగా కొయ్యడ శ్రీనివాస్‌గౌడ్, మాదాసు స్వామిగౌడ్, అకుల వెంకటేషంగౌడ్, కోశాధికారిగా నూరి పర్శురాములు గౌడ్, బుడిగే గురువయ్యగౌడ్, కార్యదర్శిగా ముత్యం విజయ్‌కుమార్‌గౌడ్, సలహాదారులుగా పెద్దంకుల శ్రీనివాస్‌గౌడ్, దుర్గం మల్లేష్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా బండకింది సత్యనారాయణగౌడ్, చింతల అంజనేయులుగౌడ్, రాజుగౌడ్, నరేష్‌గౌడ్, ఆంజనేయులుగౌడ్‌లు ఎన్నికైనట్లు సంఘం సభ్యులు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్న గౌడ నాయకులు కిరణ్‌కుమార్‌గౌడ్,రాజుగౌడ్, కులస్తులకు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**-మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**



మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్, జూలై 21, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఒకటోవార్డు నేతాజీనగర్‌లో కౌన్సిలర్ కొంకటి నళినిరవి ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి హాజరై మొక్కలు నాటారు. అనంతరం ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తీసుకున్న ప్రతీ మొక్కను నాటిసం రక్షించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రవికుమార్ పాల్గొన్నారు.

## దుండగులను వెంటనే ఉరి తీయాలి

**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు గడిపె మల్లేష్**

**హుస్నాబాద్, జూలై 21, ప్రభాతవార్త :** మణిపూర్‌లో ఇద్దరు కుకీ జాతి స్త్రీలను నగ్నంగా ఊరేగించి మానభంగం చేసి హత్య చేసి తగులబెట్టిన దుండగులను మోడీ ప్రభుత్వం వెంటనే ఉరితీయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లా డుతూ ఈ విషయంపై ప్రధాని మోడీ, రాష్ట్రపతిలు అఖిలపక్ష సమా వేశాన్ని ఏర్పాటు చేసి ఆ రాష్ట్రంలో శాంతి కమిటీ ద్వారా ప్రజల్లో ఉన్న అభద్రతా భావాన్ని తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు. స్త్రీల పట్ల దుండగులు చేసిన ఘటనలో దోషులు ఎంతటివారైనా గుర్తించి బహిరంగంగా ఉరి తీసి భవిష్యత్తులో ఇలాంటి చర్యలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు.

# పాత ఇళ్లల్లో ప్రజలు ఉండొద్దు : ఎమ్మెల్యే

**మెదక్ అర్బన్, జూలై 21 ప్రభాతవార్త:** మెదక్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాత ఇండ్లల్లో ప్రజలు ఉండవద్దని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలో సుడిగాలి పర్యటనచేసి నూతనంగా నిర్మిస్తున్న కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూలిన ఇండ్ల వద్ద తక్షణ చర్యలు చేపడుతూ ఇండ్లు నిర్మించుకోవడానికి మూడు లక్షలరూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో చెరువుల కట్టలు తెగే అవకాశం ఉన్నందున ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాలతో అక్కడక్కడా ఇబ్బందికర పరిస్థితి ఏర్పడిందని, ఎప్పటికప్పుడు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించి పర్యవేక్షణ చేస్తూ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. మెదక్ నియోజకవర్గంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా తక్షణమే స్పందిస్తూ పాలకవర్గం ప్రజాప్రతినిధులు తిరుగుతూ సహాయక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. మెదక్ పట్టణంలో ఎంఎన్ కెనాల్ పొంగడం వల్ల కొన్ని కాలనీల్లోకి నీళ్లు వచ్చాయని, అగ్నిమాపక సిబ్బంది సహాయ సహకారాలు తీసుకొని రోడ్డుపైకి నీళ్లు రాకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. అవసరం ఉన్నచోట రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీలను నిర్మించాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ అంజాగౌడ్, హవేళి ఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సీహెచ్. శ్రీనివాస్‌రెడ్డి,నాయకులు రాగి అశోక్, శ్రీధర్‌యాదవ్, సాయిరాం, పడాల సతీష్, గంజి నవీన్ ఉన్నారు.

# ప్రజల అవస్తలు పట్టని పాలకులు

**టిపిసిసి అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ**

**మెదక్ మున్సిపాలిటీ, జూలై 21 ప్రభాతవార్త :** మెదక్‌లో అభివృద్ధి బురద కుంటలా తయారైందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ఎద్దేవా చేశారు. శుక్రవారం ఆయన కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి నూతన కలెక్టరేట్, డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను సందర్శించారు. ఈ సందర్భంగా జోరు వానలు అక్కడి పరిస్థితులను తెలుసుకున్న ఆయన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పాలన తీరుపై తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజలు బురదకుంటల్లో అవస్థలు పడుతుంటే ఎమ్మెల్యే మాత్రం కాసుల వేటలో లీనమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టరేట్ నిర్మాణం లోపభూయిష్టంగా ఉందని, లోతట్టు ప్రాంతాల్లో కలెక్టరేట్ నిర్మించడం ద్వారా తీవ్ర సమస్యలు తలెత్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టూరా నీరు చేరడంతో కలెక్టరేట్ భవనం ద్వీక పల్బంలా మారిందన్నారు. కాలనీలసమస్యలు గాలికి వదిలేసారని మండిపడ్డారు. ప్రజలు మెదక్ పట్టణంలో ఎదుర్కొంటున్న సమస్యలు తొమ్మిదేళ్లుగా పడకేసాయన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం లేక డబుల్ బెడ్‌రూం కాలనీ వాసులు ఎదుర్కుంటున్న సమస్యలు వర్ణనాతీతమని ఆయన ఆందోళన



డబుల్ బెడ్‌రూం ఇళ్ల మధ్యలో నిలిచిన వర్షపు నీటిని పరిశీలిస్తున్న బాలకృష్ణ

వ్యక్తం చేశారు. మౌలిక సదుపాయల కల్పనలో పాలకులు విఫలమయ్యారని ఆయన విమర్శిం చారు. కార్యక్రమంలో మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షులు మొహమ్మద్ హఫీజ్ మొల్సాబ్, కౌన్సిలర్ రాజలింగం, మాజీ కౌన్సిలర్ విక్రమ్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ షేక్ సల్మాన్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సంజీవ్,నాగిరెడ్డి, పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ చౌదరి, జకారియా, భిక్షపతి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు ఆవు మృతి



మృతి చెందిన ఆవు

**హుస్నాబాద్(కోహెడ), జూలై 21, ప్రభాతవార్త :** పిడుగుపాటుకు పాడిఆవు మృతి చెందిన సంఘటన కోహెడ మండలం సముద్రాల గ్రామంలో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రైతు పరకాల హరీష్‌కుమార్ గురువారం సాయంత్రం వ్యవ సాయ పొలం వద్ద కట్టివేసిన ఆవు రాత్రి కురిసిన వర్షంలో పిడుగుపడి అక్కడికక్కడే మృతి చెందింది. పాలిచ్చే ఆవు మృతి చెందడంతో రైతుకు సుమారు రూ. 80 వేల నష్టం వాటిల్లి ఉంటుందని గ్రామస్తులు చెబుతున్నారు. దీంతో రైతు హరీష్ కన్నీరు, మున్నీరవుతున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక పంపి నష్ట పోయిన తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధిత రైతు వేడుకుంటున్నారు.

## 117వ రోజుకు చేరిన నిరాహార దీక్షలు





రామాయంపేటలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న జేఏసీ నాయకులు

**రామాయంపేట, జూలై 21, ప్రభాతవార్త:** రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలు నేటికి 117వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ రామాయంపేట యువత మరియు వ్యాపారస్తులు, రాజకీయాల్లోకి రావాలని జేఏసీ నాయకులు కోరారు. లేదంటే ఎవరో నాయకులు వారి సొంత ఆలోచన మేరకు చేసిన పనులు మనకు నచ్చిన, నచ్చకపోయిన వాటితో జీవితం సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, రామాయంపేట పట్టణ అభివృద్ధికి ఆటంకంగానే నిలుస్తుందన్నారు. రామాయంపేట అభివృద్ధి చెందాలంటే యుకులందరూ రాజకీయాలలోకి రావాలని, పట్టణ అభివృద్ధి కొరకు చేస్తున్న ఏ ఉద్యమానికైనా, ఎటువంటి కార్యక్రమంలో అయినా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎంపిపి, జడ్‌పిటిసి

**శివ్వంపేట, జూలై 21 ప్రభాతవార్త:** నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్తలు శుక్రవారం వేరు వేరుగా ఏర్పాటు చేసిన సమావేశంలో సూచించారు. వర్షాలు వరుసగా కురుస్తున్న నేపథ్యంలో శిథిలావస్థ ఇళ్లలో నివాసం ఉంటున్న ప్రజలు ప్రత్యామ్నాయంగా సురక్షిత ప్రాంతాల్లోని ఇళ్లలోని మారాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. వర్షాల నష్టపోయిన నివాస గృహాలను నమోదు చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని, తద్వారా వర్షాల వల్ల నష్టపోయిన ప్రజలకు న్యాయం జరుగుతుందని హరికృష్ణ, మహేష్‌గుప్తలు అభిప్రాయపడ్డారు. భారీ వర్షాల వల్ల ఎవరూ అధైర్య పడవద్దని, తాము కూడా పూర్తి సహకారం అందిస్తామని, వివిధ శాఖల అధికారులు కూడా అందుబాటులో ఉంటారని వారు అన్నారు. తడిసిన విద్యుత్ స్తంభాలు, మీటర్లను ముట్టుకోవద్దని, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సమీక్షలు జరిపి ఎలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు. వర్షాల వల్ల ఇబ్బందులు జరిగితే తహశీల్దార్‌తో పాటు తమకు సమాచారం ఇవ్వాలని హరికృష్ణ, మహేష్‌గుప్తల అన్ని గ్రామాల ప్రజలకు సూచించారు.

## అన్ని రంగాలలో విఫలమైన ప్రభుత్వం

**చిన్నశంకరంపేట, జూలై 21, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు రెండు పడుక గదులు అందించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని, రంగారెడ్డి జిల్లా బాట సింగారంలోని రెండు పడుకగదుల ఇండ్లను పరిశీలించడానికి వెళ్తున్న భాజాపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని అడ్డుకొని అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. రెండు పడక గదులకు కేంద్ర ప్రభుత్వం నిధులతో పాటు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు నిధులను అందించినప్పటికి నిర్మాణాలను సరిగ్గా నిర్మించక లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ విఫల ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పటానికి సిద్దంగా ఉన్నారని అన్నారు.

## నూతన రేషన్ షాప్‌ను ప్రారంభించిన ఎంపిపి



రేషన్ షాప్‌ను ప్రారంభిస్తున్న ఎంపిపి మానస సుభాష్

**హుస్నాబాద్, జూలై 21, ప్రభాతవార్త:** మండలంలోని బల్లునాయక్‌తండాలో శుక్రవారం నూతన రేషన్‌షాప్‌ను ఎంపిపి లకావత్ మానససుభాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులకు డీలర్ అందుబాటులో ఉంటూ ప్రతీ నెల సరుకులు క్రమం తప్పకుండా పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి, సర్పంచ్ ఇస్లావత్ రజిత, కోఆప్షన్ సభ్యులు సలీం, ఉపసర్పంచ్ జవహర్‌లాల్, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు గంగారపు చేతన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చిన్నశంకరంపేట, జూలై 21, ప్రభాతవార్త:** మండల పరిధి మిర్జాపల్లి గ్రామానికి చెందిన గణేష్ కొన్ని రోజుల క్రితం అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న జాల లక్ష్మయ్య మెమోరియల్ ట్రస్టు చైర్మన్ సాయిబాబ శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు రూ.5వే ఆర్థిక సహాయాన్ని అందించారు.

## రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన బిఆర్ఎస్ నేతలు

**జగదేవపూర్, జూలై 21,ప్రభాతవార్త:** రాష్ట్ర గిడ్డంకుల కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వేద రజినిసాయిచంద్‌ను శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ యూత్‌వింగ్ నాయకులు ఆలేటి సంతోష్‌రెడ్డి హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేసేవారికి అండగా నిలుస్తున్నారన్నారు. పార్టీ కోసం సాయిచంద్ చేసిన సేవలు మరిచి పోలేనివన్నారు. ఆయన మృతి రాష్ట్రానికి తీరని లోటన్నారు.

## మణిపూర్ అరాచకాలకు ప్రధాని, హోంమంత్రి బాధ్యత వహించాలి

**-రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ కార్యదర్శి సర్దార్‌ఖాన్**

**గజ్వేల్, జూలై 21, ప్రభాతవార్త :** బిజెపి పాలిత రాష్ట్రమైనే మణిపూర్‌లో జరిగే అరాచకాలకు దేశ ప్రధానమంత్రి మోడీ,హోంమంత్రి అమీత్‌షాలు బాధ్యత వహించాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ కార్యదర్శి సర్దార్ ఖాన్ డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మణిపూర్‌లో జరుగుతున్న అరాచకాల వెనుక పరోక్షంగా బిజెపి మద్దతు ఉందని ఆరోపించారు.శాంతిని నెలకోల్పాల్సిన ప్రధాని ఈ విషయంపై మాట్లాడక పోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్, సమీర్, మీర్జా, జమీర్‌బేగ్, బాలు, స్వామి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న సిద్దిపేట

**జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ**

**సిద్దిపేట రూరల్(చిన్నకోడూరు), జూలై 21, ప్రభాతవార్త :** అభివృద్ధిలో సిద్దిపేట దూసుకుపోతుందని జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ అన్నారు. చిన్నకోడూరు మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని పెద్దకోడూరులో శుక్రవారం ఎంపిపి కూర మాణిక్యరెడ్డితో కలిసి ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు సహకారంతో దేశంలో సిద్దిపేట అభివృద్ధిలో ముందు వరుసలో ఉందన్నారు. మంత్రి హరీష్‌రావు ప్రత్యేక చొరవతో గ్రామాల్లో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. రెండుగ్రామాల్లో మొదట విడతగా 50 మంది మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ కేంద్రాలలో మొదటగా రంగనాయకసాగర్, అంతగిరి రిజర్వాయర్లలో భూములు కోల్పోయిన మహిళలకు



కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ

ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అలాగే వితంతు మహిళలకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. రూపాయి ఖర్చులేకుండా 30 రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మహిళలు బాగుంటేనే కుటుంబాలు బాగుంటాయన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ బొడిగే సదానందంగౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కాముని ఉమేష్‌చంద్ర,ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపివో సోమిరెడ్డి, ఎంపిటిసిలు, సీసీ శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మొసర్ల మధుసూదన్‌రెడ్డి, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.



ఏసిపి సురేందర్‌రెడ్డికి పూలమొక్కను అందజేస్తున్న మేరుగు మహేష్

## ఏసిపిని కలిసిన బిఆర్ఎస్‌వి జిల్లా నేతలు

**సిద్దిపేట రూరల్, జూలై 21, ప్రభాతవార్త :** సిద్దిపేట ఏసీపీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కేతినేని సురేందర్‌రెడ్డిని బిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షుడు శుక్రవారం ఏసీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి నాయకులు పయ్యావుల శ్యామ్‌యాదవ్, రాచకొండ భిక్షపతి, గుజ్జ రాజు, గోవిందారం రవి, బండి శ్రీకాంత్, ఇరుగంటి రమేష్, తప్పట పర్శరాములు, నెల్లుట్ల విజయ్, సందబోయిన రమేష్, భానుచందర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

**మిరుదొడ్డి, జూలై 21, ప్రభాతవార్త :** దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని భూంపల్లి మండలం రుద్రారం గ్రామానికి చెందిన నగరం నాగరాజ్, మహేష్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గ బిఆర్ఎస్ నేత మామిడి మోహన్‌రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. ఆయన వెంట ఎఎంసి డైరెక్టర్ అభిలాష్, యువజన నాయకులు రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, హర్షిత్, పవన్, ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి, శ్రీనివాసచారి, రాజు, ప్రశాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మఠం భిక్షపతికి శుభాకాంక్షల వెల్లువ



మఠం భిక్షపతిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎంపీపీ హరికృష్ణ తదితరులు

**శివ్వంపేట, జూలై 21 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలోని శక్కర్ భవన్‌లో జరిగిన తెలంగాణ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన మఠం భిక్షపతిని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, పార్టీ మండల అధ్యక్షులు వై.రమణాగౌడ్, కోశాధికారి బండారి గంగాధర్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. మఠం భిక్షపతిని చైర్మన్‌గా నియమించడం మంచి పరిణామమని వారు కొనియాడారు. ఈ సందర్భంగా మఠం భిక్షపతిని తెలంగాణ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడం పట్ల వారు సిఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, మెదక్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు దుర్గప్పగారి అశోక్‌గౌడ్, రామాంతపూర్ వేణురెడ్డి, సర్పంచులు బాలమణి నరేందర్, బానోత్ సోని రవినాయక్ తదితరులు ఉన్నారు.

## ఈవిఎం మిషన్ల పనితీరుపై ఓటర్లకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న రెవెన్యూ అధికారులు

**అక్కన్నపేట, జూలై 21, ప్రభాతవార్త :** మండలంలోని దొంగల ధర్మారం, మసిరెడ్డితండా, నందారం, పోతారం(జె), రామవరం గ్రామాలలో శుక్రవారం హుస్నాబాద్ గిరిదావర్ సుహాని ఆధ్వర్యంలో ఈవిఎం మిషన్ల పనితీరుతో పాటు ఓటు వేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ ఆదేశాల మేరక ఆర్డీవో బెన్‌షాలోమ్ సూచనలతో వచ్చే ఎన్నికల్లో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునే తీరును వారికి అర్థమయ్యేలా వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కరీం పాల్గొన్నారు.



వర్షాలకు కూలిపోయిన ఇల్లు

## వర్షాలకు కూలుతున్న ఇళ్లు...ఆవేదనలో బాధితులు

**కొమురవెల్లి, జూలై 21, ప్రభాతవార్త:** నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండల పరిధిలోని పలు గ్రామాల్లో పాత ఇండ్లు, పెంకుటిండ్లు కూలిపోవడంతో బాధితులు రోడ్డున పడ్డారు. మండల పరిధిలోని గురువన్నపేటలో నరేందర్, సాయిలు, బాలపోచయ్యలకు చెందిన ఇండ్లు కూలిపోయాయి. అలాగే ఐనాపూర్‌లో చంద్రమౌళి ఇళ్లు కూలిపోయింది.

## మండలంలో కూలిన 11 ఇళ్లు...

**చిన్నశంకరంపేట, జూలై 21, ప్రభాతవార్త:** మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు మండల వ్యాప్తంగా చెరువులు, కుంటలు నిండి పొంగి పొర్లుతున్నాయి. గవ్వలపల్లి, జంగరాయి చెరువు నిండి అలుగుపారుతుంటే గ్రామస్తులు చేపలు పట్టారు. మండల వ్యాప్తంగా 11 ఇండ్లు కూలాయని, కేవలం ఖాజాపూర్‌గ్రామంలోనే 7 ఇండ్లు కూలిపోయాయని, 83.06 ఎంఎం వర్షపాతం నమోదు అయినట్లు తహసీల్దార్ మహేందర్‌గౌడ్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, విద్యుత్తు నియంత్రికలను తాకకూడదని, పిల్లలకు వర్షంలో బయటకు పంపకూడదని ఎంపీపీ బాగ్యలక్ష్మీరెడ్డి సూచించారు. మరో రెండు రోజులు ఈ విధంగానే వర్షాలు కురిస్తే మండల వ్యాప్తంగా ఉన్న చెరువులు పూర్తి స్థాయిలో నిండిపోతాయి.



ఖాజాపూర్‌లో వర్షానికి కూలిన ఇల్లు



బాధితుడికి ఎల్‌ఓసి చెక్కును అందిస్తున్న బిఆర్‌ఎస్ నాయకులు

## ఎల్‌ఓసి చెక్కులను అందజేసిన బిఆర్‌ఎస్ నాయకులు

**చేర్యాల,జూలై 21, ప్రభాతవార్త :** మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాలకు ఎల్‌ఓ సి పత్రాలను మండల బిఆర్‌ఎస్ నాయకులు అందించారు. చిట్యాల గ్రామాలకు చెందిన ఆకుల నారాయణకు గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడని రూ.60వేల ఎల్‌ఓసి, మేక అశోక్‌కు ఎన్నుముక వ్యాధితో ఇబ్బందులు పడుతున్నాడని రూ.40వేల రూపాయల ఎల్‌ఓసిలను బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం శుక్రవారం అందించారు. ఆయనతో చిట్యాల ఎంపిటీసి సులోచన శ్రీనివాస్‌రెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ బోడిగం మైపాల్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీరాములు, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ తాటికొండ సదానందం నాయకులు పెంబర్ల రాజశేఖర్, తాడూరు గ్రామ శాఖ అధ్యక్షుడు ఈరు ఐలయ్య, గంగరబోయిన సిద్ధులు పాల్గొన్నారు.

## జిన్నారం మండల ప్రజలకు పోలీసులు సూచన

**పటాన్‌చెరువు, జులై 21, ప్రభాతవార్త:** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అత్యవసరం ఉంటే తప్పా అనవసరంగా బయటకు రావద్దని ఇంట్లోనే ఉండాలని జిన్నారం ఎస్‌ఐ విజయ్‌రావు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాగ్రతగా ఉండండి నదులు, చెరువుల వద్దకు వెళ్లవద్దని, విద్యుత్ స్తంభాలను తాకవద్దని, ఎందుకంటే అవి షాక్‌కు గురి చేస్తాయన్నారు. మీ పిల్లలను బయట వదలకండని, ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ప్రయాణికులు అన్ని జాగ్రత్తలు తీసుకుని బైక్ లేదా కారులో వెళ్లేటప్పుడు నెమ్మదిగా వెళ్లాలన్నారు. పాత ఇళ్లలో ఉండే వ్యక్తులు మరింత జాగ్రత్తగా ఉండాలని, ఎందుకంటే అవి పడే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ వీటి గురించి తెలుసుకోవాలని, సహాయం కోసం ఎప్పుడైనా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు ఎస్‌ఐ విజయ్‌రావు తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న సర్పంచ్, బిఆర్‌ఎస్ నాయకులు

**గుమ్మడిదల, జులై 21, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలంలోని మంబాపూర్ గ్రామంలో నీరుడి గోపాల్ అనారోగ్యం చేత మరణించారు. స్థానిక బిఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని సంప్రదించగా వారి అంత్యక్రియల నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక స్థాయం చేయగా వాటిని బాధిత కుటుంబ సభ్యులకు గ్రామ సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దూరి లక్ష్మణ్, గ్రామ టిఆర్‌ఎస్ ఉపాధ్యక్షుడు నీరుడి వీరయ్య, మల్లెపల్లి రాజయ్య, చిన్నపోసి పోశయ్యనీరుడి శ్రీనివాస్, గొట్టుముక్కల రాజు, కొత్తపేట చిన్న మల్లేష్, నల్లవల్లి మహేష్, కంచర్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు గుంత పూడ్చివేత



పాఠశాల ముందున్న గుంతను పూడ్చివేస్తున్న దృశ్యం

**వార్తకు స్పందన**

**చిన్నశంకరంపేట,జూలై 21, ప్రభాతవార్త:** మండల పరిధి చెన్నాయిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల,అంగన్‌వాడీ కేంద్రం ముందు ప్రమా దకరంగా ఉన్న గుంత గురించి పాఠశాల ఎదు ట గుంత... ప్రమాదపు అంచున బడిపిల్లలు అనే శీర్షిక 'వార్త'లో బుధవారం ప్రచురితం అయిన విషయం విదితమే. జిల్లా విద్యాదికారి రాధాక్రిష్ణ స్పందించి నోడల్ ఆఫీ సర్ విశ్వనాథం, మండల విద్యాధికారి బుచ్చ్యా నాయక్‌లకు చరవాణిలో మాట్లాడి సమస్యను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. దీంతో వారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తితో మాట్లాడారు. ప్రధానోపా ధ్యాయుడు గ్రామాధికారుల దృష్టికి తిసుకెళ్లి ప్రమాదకరంగా ఉన్న గుంతను పూడ్చివేయించారు. ప్రమాదకరంగా ఉన్న గుంతను పూడ్చివేయడంతో పిల్లల తల్లితండ్రులు,గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## బీటీ రోడ్డుపై భారీ వరద నీరు

**-రాకపోకలకు ఇబ్బందులు**



రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీరు

**అల్లాదుర్గం, జూలై21 ప్రభాతవార్త:** ఎడతెరిపి లేకుండా నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అల్లాదుర్గం మండలంలోని చెరువులు, కుంటలు నిండు కుండలా మారి మత్తడి పోస్తున్నాయి. అల్లాదుర్గంలోని బట్టికుంట చెరువు నిండి అలుగు పోస్తుండటంతో అల్లాదుర్గం నుండి మెయిన్‌కు వెళ్లే మార్గ మధ్యలో బీటీ రోడ్డుపై నుండి పెద్దఎత్తున వరద నీరు ప్రవహిస్తుండటంతో వాహనదారులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీటి ఉధృతిని చూసి ప్రజలు భయంతో ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోయాయి. బీటీ రోడ్డుపై నుండి భారీగా నీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలు స్తంభించాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని గడిపెద్దాపూర్, ముస్లాపూర్, కాయిదంపల్లి, రాంపూర్, అప్పాజిపల్లి తదితర గ్రామాల్లోని చెరువులు, కుంటలు నిండాయి. వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఈ వర్షం వల్ల కొన్ని గ్రామాల్లో పాత ఇండ్లు కూలిపోగా, మరికొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఇంకా వర్షం కురుస్తునే ఉండటంతో ప్రజలు ఇళ్ల నుండి బయటికి రాకుండా ఇళ్లకే పరిమితమయ్యారు.

### ఆయిల్‌పామ్ కోసం భూమిని కేటాయించిన గోద్రెజ్ ఆగ్రోవెట్

సంగారెడ్డి జిల్లాలో కంపెనీకి 47,000ఎకరాల భూమిని కేటాయించినట్లు శుక్రవారం గోద్రెజ్ ఆగ్రోవెట్ యొక్క ఆయిల్ పామ్ బిజినెస్ వెల్లడించింది. తెలం గాణ ప్రభుత్వం డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ కోఆపరేషన్ (హార్టికల్చర్ అండ్ సెరికల్చర్) కేటాయించిన ఈ ప్రాంతాన్ని ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడానికి కంపెనీ వినియోగించనుంది. ఈ సందర్భంగా జిఎవిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బలరామ్‌సింగ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన తాజా కేటాయింపులో భాగంగా అదనపు జిల్లాను ఆదుకోవడం మాకు ఆనందంగా ఉందన్నారు.

# ముత్తిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే జనగామాలో తిరగనివ్వం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి కర్ణాకర్, అనంతరుల మల్లేశం

**చేర్యాల,జూలై 21, ప్రభాతవార్త :** ఈ నెల 19న కళ్యాణి గార్డెన్‌లో ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు ఏర్పాటు చేసి సమావేశంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిపై మండల శ్రీరాములు చేసిన ఆరోపణలను మండల బిఆర్‌ఎస్ నాయకులు ఖండించారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల ఎంపిపి ఉల్లంపల్లి కర్ణాకర్, బిఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు అనంతుల మల్లేశంలు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం మొదలు పెట్టినప్పటి నుండి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కేసిఆర్ వెన్నంటు ఉండి ఉద్యమంలో పాల్గొన్న వ్యక్తిపై మండల శ్రీరాములు ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న ఎమ్మెల్యేపై అనవసరం ఆరోపణలు చేస్తే జనగామాలో తిరగన్విమని అన్నారు. ఈ ప్రాంతంలో ఎప్పుడు, ఎక్కడ కనబడకుండా వెళ్ళి ఎన్నికలు రాగానే జనగామ ప్రజలు, అభివృద్ధి గుర్తుకొచ్చాయాయని మండిపడ్డారు. మరోక్క సారి జనగామ నియోజకవర్గంలో ముత్తిరెడ్డిపై అనవసరంగా ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నవీన్‌రెడ్డి, ఎంపిటీసిల ఫోరం అధ్యక్షుడు బాలరాజు, మండల కో ఆప్షన్ నాజర్, బిఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోతి దాసు, యూత్ అధ్యక్షుడు ఆకుల రాజేష్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు రాజశేఖర్, కొమురవెళ్ళి దేవస్థానం డైరెక్టర్ గిరిధర్, పిఏసిఎస్ డైరెక్టర్ కమలాకర్, నాయకులు కొలిపాక భాస్కర్ కొత్తదొమ్మాట,లక్ష్మినర్స య్య పాల్గొన్నారు.



హెరిటేజ్ సంస్థ కేంద్రం

## రైతుల వద్దకే హెరిటేజ్ సంస్థ సేవలు

**పాడి రైతులకు అవగాహన సదస్సు**

**గుమ్మడిదల, జులై 21, ప్రభాతవార్త:** హెరిటేజ్ సంస్థ ఆధ్వర్యంలో రైతు భవనంలో పాడి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కంపెనీ జోనల్ హెడ్ సత్యనారాయణ, రైతు సంఘం అధ్యక్షులు, ఉత్తమ రైతు అవార్డు గ్రహీత మంద బలరాంరెడ్డి, రీజినల్ నర్సిం గరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు బలరాంరెడ్డి మాట్లాడుతూ హెరిటేజ్ సంస్థ అధిస్తున్నటువంటి రైతు ప్రమాదభీమా, ఉచిత పశువైద్య సేవలని కొని యాడారు. గతంలో రైతులు పాలను బాలనగర్, షాపూర్ ప్రాంతాలలో తీసుకెళ్లి అమ్మేవారమని ఉత్పత్తి ఆయన చోటు నుంచి దూర ప్రాంతాలకు తీసుకెళ్లి అమ్మడం ఖర్చులకు ఇబ్బంది కలిగేదనీ రైతులు నష్టాలలో ఉండేవారని అది గ్రహించి రైతుల వద్దకే పాల సేకరణ కేంద్రం తీసుకువచ్చి రైతులను లాభాలు గడించడానికి సహకరించిన సంస్థ వారికి అభినందనలు తెలిపారు. జోనల్ హెడ్ సత్యనారాయణ మాట్లాడుతూ పాడి రైతుల ఆర్థిక అభివృద్ధి కొరకు హెరిటేజ్ సంస్థ ఎల్లప్పుడు సహకారం అందించడంలో భాగంగా పాలు పోస్తున్న ప్రతి రైతుకు లోన్ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. సంస్థ ముఖ్య ఉద్దేశ్యం పాడి రైతు ఆదాయం ప్రతి 5 సంవత్సరాలకు రెట్టింపు చేయడమేనని రీజినల్ హెడ్ నర్సింగరావు తెలిపారు. నాణ్యతతో పాటు అధిక పాలు పోస్తున్నటువంటి రైతులను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల హెరిటేజ్ ప్లాంట్ మేనే జర్ కట్టోజు నాగాచారి, రైతులు ఆనంద్ యాదవ్, సత్తిరెడ్డి, బాల్‌రెడ్డి, వినోద్ యాదవ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణస్వీకారోత్సవానికి తరలివెళ్లిన బిజెపి నాయకులు



బిజెపి అధ్యక్షుడి ప్రమాణ స్వీకారోత్సవానికి బయలు దేరిన నాయకులు

**జహీరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి శుక్రవారం పదవీ బాధ్యలు స్వీకరించి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పి సుధీర్‌కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. బిజెపి అనుకూలంగా నరేంద్రమోడి, కిషన్‌రెడ్డిలకు జిందాబాద్‌లు కొడుతూ పార్టీ నాయకులు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. కార్యక్రమానికి వెళ్లిన వారిలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్నాథం, అసెంబ్లీ కన్వీనర్ జనార్దన్‌రెడ్డి, సుధీర్‌నాథ్ పాటిల్, అడివెన్న, ఓబిసి అసెంబ్లీ కన్వీనర్ సురేష్ పూరి, నాయకులు అశోక్ బెల్కేరి, నాగరాజ్, పూల సంతోష్, మల్లేష్, ప్రశాంత్, బంటు విశ్వనాథ్ యాదవ్, దిగ్వాల్ శ్రీనివాస్‌రెడ్డి,సురేష్ తదితరులు ఉన్నారు.

## రేషన్ షాపులను పరిశీలించిన కేంద్ర విజిలెన్స్ కమిటీ సభ్యులు



రేషన్ షాపును పరిశీలిస్తున్న కేంద్ర విజిలెన్స్ కమిటీ సభ్యులు తదితరులు

**నర్సాపూర్, జులై 21.ప్రభాతవార్త:** నర్సాపూర్ మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామంలోగల రేషన్ షాపులను శుక్రవారం కేంద్ర విజిలెన్స్ కమిటీ సభ్యులు డాక్టర్ ఉపెందర్, జీఎల్ శర్మలు పరిశీలించారు.ఈ సందర్భంగా రేషన్ షాప్‌లోని రికార్డులను పరిశీలించి కార్డు లబ్దిదారులతో మాట్లాడారు ఈసందర్బంగా వారు మాట్లాడుతూ రేషన్ షాపులు సమయపాలన పాటించాలని, తప్పకుండా కీ రిజిస్టర్ అమలు చేయాలని, లబ్దిదారులకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని అన్నారు. ఫోర్ట్ ఫైడ్ ప్రాముఖ్యతను ప్రజలకు తెలిసే విదంగా అవగాహన కల్పించాలని వారు సూచించారు.రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఆనంద్‌కుమార్, మండల అధ్యక్షులు నర్సింలు పాల్గొన్నారు.

## ఈనెల 25న ఖేడ్ మండల సాధారణ సర్వసభ్య సమావేశం

**నారాయణఖేడ్, జులై 21 ప్రభాతవార్త:** ఈ నెల 25న ఖేడ్ మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షురాలు చాందీబాయి చౌహాన్ అధ్యక్షతన జరిగే సమావేశానికి హజరుకావాలని ఎండీఓ వెంకట్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఆయా శాఖల అధికారులు ఉదయం 11 గంటలకు నారాయణఖేడ్‌లోని మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించే సమావేశానికి అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆయన కోరారు.

## ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ దరఖాస్తులు ప్రారంభం

**నారాయణఖేడ్, జులై 21 ప్రభాతవార్త:** ఎంబీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా ఏర్పాటు చేసిన డ్రైవింగ్ లైసెన్స్ దరఖాస్తు కార్యక్రమాన్ని ఎంబీఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ ఎం.రోషన్‌రెడ్డి శుక్రవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంబీఆర్ ఫౌండర్ ఛైర్మన్ ఎం. రోషన్‌రెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు ఈ ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.18 సంవత్సరాలు నిండిన వారు ప్రతి ఒక్కరు అర్హులని అన్నారు.ఈనెల 31వ తేది వరకు ఈ ఉచిత దరఖాస్తుల డ్రైవింగ్ లైసెన్స్ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకట్‌రెడ్డి,సీ.ఐ. రాకమృష్ణారెడ్డి, నారాయణఖేడ్ ఎస్.ఐ.ఏడుకోండలు,నాయకులు రవీందర్‌నాయక్, నారాయణఖేడ్ మండల పార్టీ అధ్యక్షులు పరమేశ్వర్, పట్టణ అధ్యక్షులు నగేష్, ఎ.ఎం.సి. వైస్ ఛైర్మన్ విజయ్ బుజ్జి, అభిషేక్ శెట్కార్,నారాయణఖేడ్ నియోజకవర్గ బిఆర్‌ఎస్వి అధ్యక్షులు అంజాగౌడ్ యువత తదితరులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షంలో తడుస్తూ వరద ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే

**జహీరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** భారీ వర్షానికి ముంపుకు గురైన పట్టణంలోని వసంత్ విహార్ కాలనీ, ఇంద్రప్రస్థ తదితర ప్రాంతాలను శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు వర్షంలో తడుస్తూ పర్యటించి కాలనీలను పరిశీలించారు. మున్సిపల్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆయా ప్రాంతాలను పరిశీలించి ఎగువ భాగం నుంచి వచ్చిన నీరు కాలనీల్లో నిలబడకుండా కిందకు పోయేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వరద నీరు కిందకు పోకుండా నిర్మించిన ఆక్రమణలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట ఆత్మ కమిటి చైర్మన్ పెంటరెడ్డి, నాయకులు గుండప్ప, ఇజ్రాయిల్ బాబి, వసంత్ విహార్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బిజెపి అధ్యక్షులు కిషన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా నాయకులు

**సంగారెడ్డి మున్సిపాలిటి జులై 21,ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షునిగా శుక్రవారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో పదవి బాద్యతలు స్వీకరించిన, కేంద్రమంత్రి గంగాపూరం కిషన్‌రెడ్డిని సంగారెడ్డి బిజెపి పార్టీ నాయకులు కలిసి శుభకాంక్షలు తెలిపారు. కిషన్‌రెడ్డిని కలిసిన వారిలో సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు నరేందర్‌రెడ్డి,బిజెపి రాష్ట్ర నాయకులు కొండాపరరం జగన్,జిల్లా సహయ ఇంచార్చి రామకృష్ణ,నాయకులు వేణుమాధవ్,అమర్‌సింగ్ పవార్,రామ్మోహన్‌గౌడ్,యాదగిరి,

## మూడోరోజు కొనసాగిన ఉచిత డ్రైవింగ్ లైసెన్సుల దరఖాస్తుల స్వీకరణ

**సంగారెడ్డి మున్సిపాలిటి జులై 21,ప్రభాతవార్త:** రాష్ట్ర చేనేత అబివృద్ధి సంస్థ చైర్మేన్,మాజీ ఎమ్మెల్యే,జిల్లా పార్టీ అధ్యక్షులు చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమం శుక్రవారం మూడో రోజు సంగారెడ్డిలోని క్యాంపు కార్యలయంలో కొనసాగింది.నియోజకవర్గంలోని వివిద గ్రామాలకు చెందిన యువతి, యువకులు తమ దరఖాస్తులతో కార్యలయానికి చేరుకొని కార్యలయంలో అందజేశారు. ఇప్పటికే వెయ్యికి పైగా దరఖాస్తులు వచ్చినట్లు కార్యలయం సిబ్బంది పెర్కొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

**కొల్చారం, జూలై21 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్చారంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం కార్పెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సక్రుబాయి విద్యార్థులకు బాల్య వివాహాలు, బాలల హక్కులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లలకు రక్షణలు తప్పనిసరి అవసరం అని, అందుకని బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా కార్పెట్ స్వచ్ఛంద సంస్థ ముందుకు నడుస్తుందన్నారు. బాల్య వివాహాల నిర్మూలన, బాలల హక్కులను కాపాడే విషయంలో అందరూ సహకరించాలన్నారు. 0-18 సంవత్సరాల మధ్య గల పిల్లలందరి హక్కులను కాపాడాలన్నారు. బాలికల రక్షణ కోసం ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యార్థులకు బాల్య వివాహాలు చేయవద్దని ప్రతిజ్ఞ చేయించారు. అలాంటివి మాకు వినపడితే మేము సంబంధిత అధికారులకు 1098 నెంబర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి సత్యనారాయణ, పాఠశాల సిబ్బంది లక్ష్మీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ప్రజల పట్ల మోడీ వైఖరి నశించాలి

**-ఎంఎస్‌ఎఫ్ టీఎస్ మండల అధ్యక్షులు పుర్ర మహేష్**

**కొల్చారం, జూలై21 ప్రభాతవార్త:** మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనపై ఎంఎస్‌ఎఫ్ టీఎస్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని ఎంఎస్‌ఎఫ్ టీఎస్ మండల అధ్యక్షులు పుర్ర మహేష్ మాదిగ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ ప్రజల పట్ల కర్కశంగా వ్యవహరిస్తున్నారని, మణిపూర్‌లో ఆదివాసీలపై జరుగుతున్న అమానుష దాడులే దీనికి నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశంలో మోడీ పాలనలో ఎస్సీ, ఎస్టీలపై అనేక దాడులు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే నిందితులను ఎన్‌కౌంటర్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటా ఎస్సీ, ఎస్టీ, దళిత బహుజన సంఘాల తరపున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## బదిలీపై వెళ్తున్న తహశీల్దార్‌కు ఘన సన్మానం

**కొల్చారం, జూలై21 ప్రభాతవార్త:** కొల్చారం మండల తహశీల్దార్‌గా పనిచేసిన చంద్రశేఖర్‌రావు బదిలీపై మెదక్ కలెక్టరేట్‌కు వెళ్తుండటంతో శుక్రవారం డిప్యూటీ తహశీల్దార్ కిషోర్, ఆర్‌ఐ ప్రభాకర్, సర్వేయర్ అనురాధ, ఆపరేటర్ రాజులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

**ఇంచార్జి తహశీల్దార్‌గా కిషోర్..** కొల్చారం మండల తహశీల్దార్‌గా డిప్యూటీ తహశీల్దార్‌గా పని చేస్తున్న కిషోర్‌కు ఇంచార్చి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఏ సమస్యలు వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి

**కంగ్టి, జులై 21, ప్రభాతవార్త:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో సాగవుతున్న పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ చారి శుక్రవారం పరిశీలించారు. మండలంలోని చౌకన్‌పల్లి గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పంటలను పరిశీలించి పంట చేనులో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. పంటల అధిక దిగుబడి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు పలు సూచనలు చేశారు.

# పొంగిపొర్లుతున్న నర్సాపూర్ పందివాగు

**నర్సాపూర్, జులై 21, ప్రభాతవార్త:** గత నాలుగు రోజులుగా ఎడతెలిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నర్సాపూర్ నర్సాపూర్ నియోజకవర్గంలో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ముఖ్యంగా నర్సాపూర్ పట్టణంలోని అడ్డాకూలీలు చిరు వ్యాపారులు ఎడతెరిపి లేకుండా కరుస్తునన వర్షాలకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని చిరువ్యాపారులు, అడ్డాకూలీలు పనులు లేక తిండి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఈ వర్షాళక నర్సాపూర్ నియోజకవర్గంలోని గ్రామాల చెరువు కుంటల్లోకి బారీ గా నీరు చేరి చెరువు కుంటలు నిండు కుండలా తలపిస్తున్నాయి. దీంతో ప్రజలు బయటకు వెళ్లకుండా ఇండ్లల్లోనే ఉంటు బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు.నర్సాపూర్ పట్టణంలోని విఘ్నేశ్వర కాలనీలో వర్షానికి నీరు రాగా కాలనీ అంత జలమయం అయ్యింది. దీంతో కాలనీ కాలనీ వాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నర్సాపూర్ పట్టణ సమీపంలోని హైద్రాబాద్‌కు వెళ్ళె ప్రధాన రోడ్డులో గల పపందివాగు ఈ వర్షానికి పొంగిపొరుక్లతే పారుతుంది. ఈ వాగు పారుతుండగా నర్సాపూర్ పట్టణ ప్రజలు వర్షంలో ఇక్కడికి వచ్చి తిలకిస్తునానరు. అంతేగాక ఈ వర్షాలకు మండల పరిధిలోని తుజాల్‌పూర్ గ్రామానికి చెందిన మంగలి శ్రీనివాస్ పూరిళ్ళు కూలీపోగా బ్రాహ్మణపల్లి గ్రామానికి



పందివాగు పారుతున్న దృశ్యం



పెంకుటిళ్ళు పాక్షికంగా కూలిన దృశ్యం

చెందిన చాకలి కృష్ణ పెంకుటిల్లు పాక్షికంగా కూలీపోయింది అంతేగాక మండల రిధిలోని పలు గ్రామాల్లో నర్సాపూర్ పట్టణంలో ఈ ఎడతెరిపి వర్షాలకు ప్రజలు జనజీవనానికి ఇబ్బందులు పడుతున్నారు.

## డప్పూర్‌లో ఎరువుల దుకాణం పరిశీలన

**న్యాల్‌కల్, జులై 21, ప్రభాతవార్త:** ఎరువుల దుకాణంలో రైతులు కొనుగోలు చేసిన సరుకులకు విధిగా రశీదులు అందచేయాలని మండల వ్యవసాయ అధికారిణి ఎన్ లావణ్య సూచించారు. శుక్రవారం మండలంలోని డప్పూర్ గ్రామంలోని శ్రీ సిద్ది వినాయక ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలోని రికార్డులను పరిశీలించి దుకాణం నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

## కూలిన ఇంటిని పరిశీలించిన చింత సాయినాథ్

**రూ.10వేల ఆర్థిక సహాయం అందజేత**



కూలిన ఇంటిని పరిశీలిస్తున్న చింత సాయినాథ్ దృశ్యం

**సదాశివపేట, జులై 21, ప్రభాతవార్త:** గత మూడు రోజులుగా మేఘాలకు చిల్లులు పడ్డాయన్నట్లుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్నా వర్షాలతో ప్రజలు బేజారవుతున్నారు. కురుస్తున్న వర్షానికి పట్టణంలోని 25వ వార్డులో గురువారం రాత్రకి డి చంద్రశేఖర్ ఇట్లు కూలిపో యింది. విషయం తెలుసుకున్న చింత సాయినాథ్ శుక్రవారం ఉదయం చంద్రశేఖర్ ఇంటికి చేరుకుని కూలిని ఇంటిని పరిశీలించి కుటుంబ సభ్యులను ఓదార్చి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని కుటుంబ సభ్యులకు హామి చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు అశోక్, వీరేష్, మల్లికార్జున్, వేణు, వీరన్న, అఖిల్ పాల్గొన్నారు.

## మునిపల్లిలో కూలిన ఇళ్ల పరిశీలన

**జాగ్రత్తలు చెప్పిన సర్పంచ్, ఆర్‌ఐ, కార్యదర్శి**



కూలిన ఇళ్లను పరిశీలిస్తున్న సర్పంచ్, అధికారులు

**మునిపల్లి, జులై 21, ప్రభాతవార్త:** గత రెండు మూడు రోజులుగా మేఘులకు చిల్లులు పడ్డాయన్నట్లుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గ్రామాలు తడిసిముద్దవుతున్నాయి. గ్రామాల్లోని ఇండ్ల నుంచి ప్రజలు ఇంటి బయటకు వచ్చే ఆస్కారం లేకుండా పోవడంతో ప్రజలు తమ తమ ఇండ్లకే పరిమితం అవుతున్నారు. మండల కేంద్రమైన మునిపల్లి గ్రామంలో వర్షానికి కూలిన ఇండ్లను గ్రామ సర్పంచ్ రమేష్ ఆర్‌ఐ రవీందర్, పంచాయితీ కార్యదర్శి రాజ్ కుమార్‌లు పరిశీలించి ఇంటి వాసులకు తగు జాగ్రత్తలు సూచించారు.

## ఎస్‌ఐగా బాధ్యతలు స్వీకరించిన రామ నాయుడు

**న్యాల్‌కల్, జులై 21, ప్రభాతవార్త:** హద్నూర్ పోలీసు ఠాణా ఎస్‌ఐగా రామ నాయుడు బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు హద్నూర్ ఎస్‌ఐగా విధులు నిర్వహించిన వినయ్‌కుమార్ జిల్లాలోని కొండాపూర్ ఠాణాకు బదిలీపై వెళ్లఆ పటాన్‌చెరు ఎస్‌ఐగా సేవలందించిన రామ నాయుడు బదిలీపై హద్నూర్‌కు చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. హద్నూర్ ఎస్‌ఐగా విధులు స్వీకరించిన రామనాయుడు మర్యాద పూర్వకంగా స్థానిక ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావును కలుసుకున్నారు. శాంతి భద్రతల కొరకు శక్తి వంచన లేకుండా విధులు నిర్వహిస్తానని, అందుకు మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు తమ వంతు సహకారం అందించాలని రామనాయుడు సూచించారు.

## ర్యాపిడ్ రెస్పాన్స్ టీంల ఏర్పాటు

**-డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శంకర్**

**జహీరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు తీసుకునే ముందస్తు చర్యల కొరకు శుక్రవారం జహీరాబాద్ డివిజన్ కార్యాలయంలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీంలను ఏర్పాటు చేశారు. డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్, ఎపిడిమిక్ సెల్ అధికారి డాక్టర్ శంకర్ ఆధ్వర్యంలో నియమించిన ర్యాపిడ్ రెస్పాన్స్ టీం బాధ్యులకు పలు సూచనలు, సలహాలు అందచేశారు. డివిజన్ పరిధిలోని 9 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆసుపత్రి వైద్యులు ఆధ్వర్యంలో కమిటీల ఏర్పాటు చేశామని డాక్టర్ శంకర్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని ఏదేని గ్రామంలో, వార్డులో వర్షాకాలానికి సంబంధించిన సీజనల్ వ్యాధులు ప్రబలితే ర్యాపిడ్ రెస్పాన్స్ టీంలకు సమాచారం అందచేయాలని, టీం బాధ్యులు వ్యాధులను అరికట్టేందుకు తగు చర్యలు తీసుకుంటారన్నారు.

## జహీరాబాద్ మున్సిపాలిటీకి రూ.30 కోట్లు

**జహీరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** జహీరాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి 30 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్ పేర్కొన్నారు. మున్సిపల్ అభివృద్ధికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆదేశాల మేరకు 30 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ మున్సిపల్ పురపాలక ముఖ్య ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ ఉత్వర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. మంజూరైన నిధులతో పట్టణంలోని మురికి కాలువలు, సిసి రోడ్లు వేసేందుకు ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. జహీరాబాద్ మున్సిపల్‌కు 30 కోట్లు మంజూరు కావడం పట్ల పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## చార్‌దామ్ యాత్రికులకు ఘన స్వాగతం

**ఝరాసంగం, జులై 21, ప్రభాతవార్త:** జన్మనిచ్చిన తల్లిదండ్రులే కనిపించే దేవుళ్లన, తల్లిదండ్రులను పూజిస్తే సర్వదేవతలను పూజించినట్లే అని మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి మాతృశ్రీ అనసూయమాత అన్నారు. శుక్రవారం ఆశ్రమ పాఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామని అవదూత గిరి మహారాజ్ (అప్పగారు), మహంత్ సిద్దేశ్వర్ స్వామి తమ బృంధం సభ్యులతో ఈ నెల 6వ తారీఖున చార్‌ధామ్ యాత్రకు వెళ్లి కేదార్‌నాథ్, బద్రీనాథ్, గంగోత్రి, యమునోత్రి, ఉత్తర కాశీ ఋషికేష్ దేవాలయాలను లోక కళ్యాణార్థం సందర్శించి పూజా కార్యక్రమాలు ముగించుకుని శుక్రవారం ఆశ్రమానికి చేరుకోగా గ్రామస్థులు, ఆశ్రమ వాసులు ఘనంగా స్వాగతం పలికారు. ఆశ్రమంలో అధిక శ్రావణ మాసంను పురష్కరించుకుని కొనసాగుతున్న గోపూజ, జ్యోతిర్లింగాలకు అభిషేకం, దత్తాత్రేయ స్వామి వారికి పాద పూజ, రుద్ర సహిత దత్త యజ్ఞం, పూర్ణాహుతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## కురుస్తున్న వర్షం.. దెబ్బతిన్న రోడ్లు

**జహీరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** ఇటీవల కురుస్తున్న వర్షాలతో నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని ధనసిరి మాడిగి గ్రామాల మధ్య రోడ్డు దెబ్బతినడంతో ప్రయాణాన్కి ఆస్కారం లేకుండా పోయింది. ఆయా గ్రామాలకు వెళ్లే ప్రయాణీకులు అర చేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. ధనసిరి, మాడిగి గ్రామాల మధ్య రోడ్డు ధ్వంసం అయినట్లు తెలుసుకున్న తహసీల్దార్ ప్రేమ్‌కుమార్, ఎంపిడిఓ మహేష్‌లు దెబ్బతిన్న రోడ్డును పరిశీలించారు. వర్షాలకు రోడ్డు దెబ్బతిందని, ప్రయాణీకులు అప్రమత్తంగా ప్రయాణించాలని తహసీల్దార్, ఎంపిడిఓలు ప్రజలకు సూచించారు. ఆయా గ్రామాల్లో రోడ్డు దిబ్బతిన్నట్లు టాం టాం చేయించాలని ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులకు సూచించారు.